# పుష్కరాల్లో పెద్దపల్లి ఎంపికి అవమానం



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాలేశ్వరంలో జరిగే సరస్వతి పుష్కరాల్లో పెద్ద పెల్లి ఎంప గడ్డం వంశీ కృష్ణ ఫ్లెక్సీల్లో ఫోటో లేక పోవడంతో సరస్వతి పుష్క రాల్లో భాగంగా ముఖ్య మంత్రి సరస్వతి ఘాట్ ప్రారంభిస్తున్న సందర్భంలో కాంగ్రెస్ కార్యకర్తలు ఫ్లెక్సీలతో నిరసన తెలిపారు. ఎండో మెంట్ అధికారులు ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలలో దళిత ఎంపీ అయినందుననే ఫ్లెక్సీల్లో ఫోటోలు వేయలేదని, పుష్కరాలకు ఎంపిని ఆహ్వానించకపోవడంతో కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. ఈ పుష్కరాల్లో ఎంపి వంశీకృష్ణను అవమానపరిచారని వారు ఆరోపించారు. ఫ్లెక్సీ లొల్లితో సిఎం పర్యటనలో స్వల్ప ఉద్రోక్తత చోటుచేసుకుంది. వెంటనే పోలీసులు రంగంలోకి దిగి ఆందోళన కారులను చదరగొట్టి అక్కడ నుంచి పంపించి వేశారు.


ప్రజాపక్షం

జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శుక్రవారం | 16 మే, 2025 | పేజీలు : 08


# నదులను పూజించడం మన సంస్కృతి, సంప్రదాయం

కాళేశ్వరం క్షేత్రాన్ని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతాం

200 కోట్లతో కాళేశ్వరం అభివృద్ధికి సిఎం హామీ

సరస్వతి పుష్కరాల పర్యటనలో సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి







**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి/కాళేశ్వ-రం;**జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం త్రివేణి సంగమ తీరం వద్ద కొనసాగుతున్న సరస్వతీ పుష్కరాల పర్యటనలో భాగంగా గురువారం సాయంత్రం సిఎం రేవంత్ రెడ్డి సరస్వతి ఘాట్ వద్ద పుష్కర భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నా హయంలో ఇలాంటి గొప్ప కార్యక్రమం నిర్వహించడం నా అదృష్టంగా భావిస్తున్నానని అ న్నారు. రాష్ట్రంలో అయినా నదులను పూజించడం మన స ంస్కృతి, సంప్రదాయమని తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలని కోరడం జ రిగిందిలని,మంథని నియోజకవర్గానికి పెద్ద చరిత్ర ఉన్నద ని తెలిపారు. దేశ ఆర్థికాభివృద్ధికి ఆద్యుడు పివి నరసింహారావు మంథని వాసి అన్నారు. ప్రపంచంలో మన దేశ ఆ ర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి కృషి చేసిన పీవీ నరసింహారావు మంథని బిడ్డ, తదుపరి శ్రీపాదరావు ప్రాతిని ధ్యం వహించారని అన్నారు. శ్రీపాద రావు సభను ఎంతో హుందాగా నడిపించారని తెలిపారు. రాష్ట్రంలో లక్షల కోట్లు విదేశీ, స్వదేశీ పెట్టు బడులను పెట్టించడం, ప్రైవేట్ ర ంగంలో వేల కోట్ల పెట్టు బడులను తేవడం రాష్ట్రం అభివృద్ధిలో శ్రీధర్ బాబు కృషి చాలా గొప్పదని అన్నారు. మంథని నియోజక వర్గ అభివృద్ధికి, నిరంతరం కష్ట పడే శ్రీధర్ బాబును ప్రజలే కాపాడు కోవాలన్నారు. ఆయన సేవలు రాష్ట్రం యావత్తు అవసరమని, ఆయన నియోజకవర్గ అభివృద్ధికి తక్కువ సమయం కేటాయింపు చేసి రాష్ట్ర అభివృద్ధికి ఎక్కువ సమయం కేటాయించాలని తెలిపారు. శ్రీధర్ బాబు రోజుకు 18 గంటలు పని చేస్తున్నారని కొనియాడారు. కాళేశ్వరం అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ చేయాలని మంత్రి కోరారని, కానీ 100 కోట్లు కావాలని అడిగారని నేను 200.కోట్లు ఇస్తానని కాళేశ్వరం క్షేత్రాన్ని ప్రముఖ పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. రాష్ట్రంలోనే కాళేశ్వరాన్ని గొప్పగా అభివృద్ధి చేయాడానికి వంద కాదు, రెండు వందల కోట్లు కేటాయించి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తానని సిఎం హామి ఇచ్చారు. గోదావరి, కృష్ణా పుష్కరాలను,సమ్మక్క సారలమ్మ జాతరను ఘనంగా నిర్వహిస్తామని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తరుపున గ్రీన్ ఛానల్ లో నిధులు విడుదల చేస్తా అన్నారు. మంథని నియోజక వ ర్గం ప్రజలు అదృష్టంగా గర్వంగా భావించే నాయకుడు మ ంత్రి శ్రీధర్ బాబు అని, తప్పకుండా మంథని నియోజక వ ర్గం అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. సరస్వతి పుష్క రా లు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను,ఇతర శాఖల అధికారులను అభినందించారు.

**రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ**

ముఖ్యమంత్రి, దేవాదాయ శాఖ మంత్రి ప్రత్యేక కృషి వల్ల ఈ రోజు పుష్కరాలను అంగ రంగ వైభవంగా నిర్వహించుకుంటున్నామని అన్నారు. మొట్టమొదటి సారి కాశిలో ఏవిధంగా హారతి ఉంటుందో సరస్వతి హారతి కాళేశ్వరంలో చేయాలని ముఖ్యమంత్రి సూచన మేరకు కాశి నుండి పండితులను ప్రత్యేకంగా రప్పించడం జరిగిందని అన్నారు. భక్తుల సౌకర్యార్థం టెంట్ సిటీ కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అన్ని శాఖల సమన్వయంతో రాబోవు 11 రోజుల పాటు జరిగే పుష్కరాలను విజయవంతంగా నిర్వహించ బోతున్నామని అన్నారు. మాదవానంద సరస్వతి సూచన మేరకు దేవాలయాల పవిత్రను కాపాడాలని కోరారు. మారుమూల ప్రాంతం అయిన కాళేశ్వరం టూరిజంహబ్‌గాఅభివృద్ధి చేయాలని కోరారు. 20 సంవత్సరాల కాలంలో పెండింగ్ ఉన్న చిన్న కాళేశ్వర ప్రాజెక్ట్ పనుల ము ఖ్యమంత్రి ప్రత్యేక చొరవ వల్ల విజయవంతంగా నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, మళ్ళీ ఒక్క సారి ప్రాజెక్ట్ ప్రారంభోత్సవానికి రావాలని కోరుతున్నామని తెలిపారు. మంత్రి పొన్నం ప్ర భాకర్ చొరవతో 3 కోట్ల రూపాయలుతో బస్టాండ్ నిర్మాణానికినిధులువిడుదలచేసినందుకుధన్యవాదాలు తెలిపా రు.

**దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ**

పుష్కరాలను అంగరంగ వైభవంగా జరగాలని గొప్ప సంకల్పంతో ఈరోజు పుష్కరాలను నిర్వహించుకుంటున్నామని తెలిపారు. దేశంలో ఇతర రాష్ట్రాలు తెలంగాణను చూస్తున్నాయని,గతంలో ఎన్నడు లేని విధంగా గోదావరి హారతి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్య ల్మంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక కృషి వల్ల భక్తుల సౌకర్యార్థం సరస్వతి పుష్కరాలకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. దేవాదాయశాఖ తో పాటు ఇతర శాఖల అధికారులు ఎంతో గొప్పగా ఏర్పాట్లు చేశారని అభినందించారు.తెలంగాణ రాష్ట్రంలో సరస్వతి పుష్కరాలను గగనంగా నిర్వహించి కుంటున్నామని, ఇదే స్ఫూర్తితోరాబోయే రోజుల్లో వచ్చే గోదావరి, ప్రాణహిత , కృష్ణ పుష్కరాలు, మేడారం జాతరలను ఘనంగా నిర్వహించబోతున్నామని అన్నారు. భ క్తుల వేసవి దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తగా ఉండాలని గో దావరి పరిసరాల్లో భక్తులు స్నానాలు చేసి వ్యర్థాలను గో దావరిలోను, పరిసరాల్లో వేయకుండా పరిశుభ్రత పా టించాలని కోరారు.అధికారులు మిగిలిన 111 జరగబో యే కార్యక్రమాలను నిబద్ధతతో పని చేసి పుష్కరాలను వి జయవంతం చేయాలని.సూచించారు. భక్తుల పుష్కర స్నానం చేసి క్షేమంగాఇంటికిచేరుకునే విధంగా చ ర్యలు తీసుకోవాలని కోరారు.ఇంత పెద్ద పెద్ద ఎత్తున పు ష్కరాలకు ఏర్పాట్లు చేసిన అధికారులను అభినందించారు.రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొట్టమొదటి సారిగా ఈ రోజు ఇంత ఘనంగా సరస్వతి పుష్కరాలు నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. దేశ ప్రజల సంక్షేమాన్ని, రాష్ట్ర ప్రజల క్షేమాన్ని కాంక్షించి ఈ పుష్కరాలను నిర్వహించడం శుభ సూచకమని అన్నారురాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకున్న ఈ పుష్కరాలను ఘనంగా నిర్వహించడానికి కృషి చేసిన ముఖ్య మంత్రి ధన్యవాదాలు తెలిపారు.

**రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ**

మహాకాళీ, మహాలక్ష్మీ కటాక్షాలతో తెలంగాణ రాష్ట్రంలో సరస్వతి కటాక్షంతో మంచి విద్యను విద్యార్థులను అందించాలని సరస్వతి అమ్మ వారి కటాక్షం ఉండాలని కోరుతూ ఎంత పెద్ద ఎత్తున పుష్కరాలకు ఏర్పాట్లు చేసిన ముఖ్య మంత్రి గారికి ధన్యవాదాలు తెలుపారు. ప్రభుత్వ విప్ లు ఆది శ్రీనివాస్, లక్ష్మణ్, శాసన సభ్యుడు, గండ్ర సత్యనారాయణరావు, మక్కన్ సింగ్, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, సమాచార శాఖ ప్రత్యేక కమిషనర్ వినయ్ క్రిష్ణా రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, దేవాదాయ శాఖ డైరెక్టర్ వెంకట్ రావు, ఎస్పి కిరణ్ ఖరే తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ



**ప్రజాపక్షం/టేకుమట్ల :** టేకుమట్ల మండలంలోని గర్మిళ్లపల్లి గ్రామానికి చెందిన చెట్టి దామోదర్ ఎస్సై తండ్రి చెట్టి రాజేశం ఇటీవల మరణించిన సంగతి తెలుసుకొన్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ ఆ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ ఆ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. మండల ప్రధాన కార్యదర్శి దాసారపు సదానందం, బొల్లపల్లి విశ్వనాథ్, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ మండల కార్యదర్శిగా నకీర్త ఓదెలు

**ప్రజాపక్షం/కమలాపూర్:** సిపిఐ పార్టీ నూతన కార్యవర్గం ఎన్నిక రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు శ్రీనివాస్ అధ్యక్షతన రెండవ మహాసభ కార్యక్రమంలో భాగంగా ఎన్నుకోవడం జరిగింది. సిపిఐ పార్టీ మండల కార్యదర్శిగా నకీర్త ఓదెలు, సహాయ కార్యదర్శిగా గోల మహేందర్, ఎండి. షామిని, కోశాధికారిగా జక్కు రాజు గౌడ్, కార్యవర్గ సభ్యులుగా శనిగరపు వంశీ, శనిగరపు బాలు, మాస్ ప్రసాద్, బొజ్జం లక్ష్మి, జయప్రద, లచ్చయ్య, దుర్గం సంపత్, జక్కుల మహేష్, చిగురు రవి, కుమ్మరి సుధాకర్, వర్ణ శ్రీనివాస్ రెడ్డి, శంకర్, వాడికారి భాస్కర్ రావు, పెర్క భాస్కర్, బండారి రాధిక, జేరిపోతుల శిరీష, ఈసంపల్లి ఐలయ్య, మాట్ల భాస్కర్, ఎండి. నవాబ్ ఎన్నికయ్యారు.

## త్రివేణి సంగమంలో పుష్కర స్నానం

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం త్రివేణి సంగమం వేద మంత్రోచ్ఛారణలతో మారుమోగుతోంది. సరస్వతి సంగమంలో గురువారం ఉదయం 5.44 నిమిషాలకు పుష్కరాలు ప్రారంభమయ్యాయి. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పద్మ దంపతులు పుష్కర స్నానం చేశారు. మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు, ఆయన సతీమణీ, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, హైకోర్టు న్యాయమూర్తి సూరపల్లి నంద, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పోరేషన్ ఛైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి, భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పుష్కర వేడుక ప్రారంభోత్సవానికి హాజరయ్యారు.

## ఈటలపై తప్పుడు వ్యాఖ్యలు చేస్తే బుద్ధి చెబుతాం



**ప్రజాపక్షం/ఖిలావరంగల్ :** నేడు ఓ సిటీ లోని ఎర్రబెల్లి ప్రదీప్ రావు క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ, ఈటల రాజేందర్ అనే వ్యక్తి ప్రజల చేత 7 సార్లు ఎన్నుకోబడి జనం మెచ్చిన నాయకుడిగా నిలిచాడు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అవినీతిని అక్రమాలను రాష్ట్ర ముఖ్యమంత్రిని ప్రశ్నిస్తే ఆ యొక్క ప్రశ్నలకు జవాబు ఇవ్వలేక జగ్గారెడ్డి పదవి కోసం విచ్చలవిడిగా నోటికి ఏది వస్తే అది మాట్లాడుతున్నాడు. జగ్గారెడ్డి నీకు టిపిసిసి పదవి కోసం రేవంత్ రెడ్డిని ఎన్ని మాటలు అన్నావో నీకు గుర్తుందా. అదే ఇప్పుడు పదవి కోసం రేవంత్ రెడ్డి మెప్పుకోసం ఇలాంటి వ్యాఖ్యలు మా నాయకుడి మీద చేస్తే నిన్ను బయట కూడా తిరుగనీయకుండా చేస్తారు మా భారతీయ జనతా పార్టీ సైనికులు.. ఖబర్దార్ జగ్గారెడ్డి దేశమంతా యుద్ధ వైపు చూస్తుంటే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచ సుందరి మణులకు కోసం ఏర్పాట్లు చేస్తున్నది. కానీ వరంగల్ తూర్పు నియోజకవర్గంలో చిరు వ్యాపారుల వ్యాపార సముదాయాలను కాంగ్రెస్ పార్టీ ధ్వంసం చేస్తూ వారి పొట్ట గొడుతూ వారి ఉపాధిని సర్వనాశనం చేస్తున్నది. ఈ కాంగ్రెస్ పార్టీ, వారికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న ఇలాంటి పనులను ప్రోత్సహించరాదు. స్థానిక మంత్రి పట్టి పట్టనట్లుగా వ్యవహరిస్తూ నియోజకవర్గ అభివృద్ధి పదంలో నడిపించాలన్నారు. బిజెపి సీనియర్ నాయకులు మాజీ మేయర్ డాక్టర్ రాజేశ్వరరావు, మాజీ పార్లమెంట్ సభ్యులు సీతారాం నాయక్, మాజీ శాసనసభ్యులు వన్నాల శ్రీరాములు ఆరూరి రమేష్, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్ , బిజెపి సీనియర్ నాయకులు కొరబోయిన రాజ యాదవ్ మంద ఐలయ్య, నరహరి, వేణుగోపాల్ రెడ్డి, మందాల తమ్మిరెడ్డి, కాలి ప్రసాద్, కుసుమ సతీష్, వన్నాల వెంకటరమణ, రత్నం సతీష్ షా, మల్లాడి తిరుపతి రెడ్డి, అల్లం, నాగరాజు, తాబేటి వెంకట్ గౌడ్ పాల్గొన్నారు.

## తక్కువ యూరియా వాడితేనే సాగు ఖర్చు ఆదా



### ప్లాంట్ సోడియం (ప్రిన్సిపల్ సైంటిస్ట్) వెంకన్న

**ప్రజాపక్షం/గూడూరు:** యూరియా వాడకం తగ్గించడం ద్వారా సాగు ఖర్చును తగ్గించుకోవచ్చని ప్లాంట్ సోడియం విభాగం ప్రిన్సిపల్ సైంటిస్ట్ వెంకన్న అన్నారు.బుధవారం మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం అయోధ్యపురం గ్రామంలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం వరంగల్ ఆఫీసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం మరియు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమం గురువారం జరిగింది.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ వి వెంకన్న మాట్లాడుతూ తక్కువ యూరియా వాడడం వల్ల సాగు ఖర్చును తగ్గించుకోవచ్చని భూసార పరీక్షలు చేయించి భూమికి అనుగుణంగా ఎరువుల వాడకం ద్వారా నేల తల్లి ఆరోగ్యాన్ని కాపాడవచ్చుని అన్నారు. అదేవిధంగా పురుగు తెగులు మందులు మరియు విత్తనాలు కోనుగోలు చేసిన రసీదులను భద్రపరుచుకోవాలని తద్వారా కష్టకాలంలో నష్టపరిహారాన్ని పొందువచ్చని తెలిపారు. డాక్టర్ డి వీరన్న సైంటిస్ట్ మాట్లాడుతూ సాగు నీటి పద్ధతిలో పంట మార్పిడి వల్ల పర్యావరణాన్ని కాపాడుకోవచ్చు అని తెలిపారు.గూడూరు మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ మాలిక్ మాట్లాడుతూ శాస్త్రవేత్తలు వివరించిన అంశాలను రైతులందరూ పాటించాల్సిందిగా కోరారు.ఈకార్యక్రమంలో రైతు ధాన్యలక్ష్మి రైతు పరస్పర సహకార సంఘం ప్రెసిడెంట్ బీరం సురేందర్ రెడ్డి రైతలు గాదే అంగారెడ్డి పోగాకు వెంకన్న మాందాసు రమేష్ తదితరులు పాల్గోన్నారు.

## రెడ్డి మహిళా పరపతి సంఘం భవనానికి శంకుస్థాపన



**ప్రజాపక్షం/ నర్సంపేట:** నర్సంపేట పట్టణంలోని రెడ్డి మహిళా పరపతి సంఘం భవన నిర్మాణం కొరకు నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి గురువారం భూమి పూజ చేశారు. పరపతి సంఘం లావాదేవీల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కుటుంబాలు ఆర్థిక పరిపుష్టిత పొందాలంటే మహిళలు చైతన్యవంతులు అవడంతో పాటు పరిశ్రమలను స్థాపించి ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎంఎస్‌పి మండల అధ్యక్షులుగా నర్సింగ రవి

**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** మండలంలోని నెల్లుట్ల గ్రామానికి చెందిన, నర్సింగ రవిని మన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు, ఎమ్మార్పీఎస్ జాతీయ పొలిట్ బ్యూరో సభ్యులు బొడ్డు దయాకర్, ఎం ఎస్ పి మండల అధ్యక్షులుగా వారిని నియమించారు. అనంతరం నర్సింగ రవి మాట్లాడుతూ, నాపై నమ్మకంతో, మహాజన సోషలిస్ట్ పార్టీ, లింగాల గణపురం మండల అధ్యక్షులుగా, నియమించినందుకు, మంద కృష్ణ కు, బొడ్డు దయాకర్ కు, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మందకృష్ణ మాదిగ నాయకత్వంలో పనిచేసే మాదిగలకు అండగా ఉంటూ, నా యొక్క సహాయ సహకారాలు అందజేస్తూ, పీడిత వర్గాల ను ఏకం చేసి ఉద్యమిస్తానని, బడుగు బలహీన వర్గాలకు, రాజ్యాధికారాన్ని సాధించేవరకు, ఒక దిశగా పోరాటాలను కొనసాగిస్తూ, అన్ని గ్రామాలలో నూతన కమిటీ నిర్మాణాలను చేస్తూ, ఉద్యమిస్తానని వారు తెలిపారు. ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, ఎమ్మెస్ ఎఫ్, తదితర మాదిగ జాతి బిడ్డలకు, కొయ్యడ మల్లేష్, రాగల్లఉపేందర్, గద్దల కిషోర్, పైసా రాజశేఖర్, సం దేన రవీందర్ , బొట్ల మహేష్, నల్ల లాజర్ గండి సురేష్, గడ్డం సోమరాజులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## నివాళులర్పించిన ఎర్రబెల్లి



**ప్రజాపక్షం/కొడకండ్ల:** మండలంలోని రామేశ్వరం తండా గ్రామంలో గ్రామ మాజీ సర్పంచ్ లాలు నాయక్ తల్లి మాలోతు జాంకి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. గురువారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆమె చిత్రపటానికి నివాళులు అర్పించారు. వారి వెంట బీఆర్ఎస్ పార్టి నాయకులు, స్థానిక నాయకులు, యూత్ నాయకులు, తదితరులున్నారు.

# అన్ని విధాలుగా కార్మికులను నష్టపరిచేలా బిజెపి కుట్ర




**ప్రజాపక్షం/మరిపెడ:** ఈనెల 20న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి గుండగాని మధుసూధన్ పిలుపునిచ్చారు. గురువారం సార్వత్రిక సమ్మె పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ బిజెపి నియంతపాలన పాలనకు వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారు. సమ్మెలో కార్మికులందరూ పాల్గొని 44కార్మిక చట్టాలను రద్దు చేసి నూతన కార్మిక విధానాల పేరుతో నాలుగు లేబర్ కోడ్‌లు తీసుకువచ్చిన ప్రజాస్వామ్యకులను బిజెపి ప్రభుత్వం కాలరాస్తున్నారని అన్నారు. కార్మికులకు సమ్మె చేసే హక్కు ప్రశ్నించే హక్కును ఉద్యోగ భద్రత హక్కు, జీతాలు పెంచుకునే హక్కులతో పాటు అన్ని విధాలుగా కార్మికులను నష్టపరిచేలా బిజెపి కుట్ర చేస్తోందన్నారు. ప్రభుత్వ ప్రైవేట్ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు ఉద్యోగులను దోపిడి చేస్తూ లాభాలు గడుస్తున్న కార్పోరేట్ సంస్థలకు ఊడిగం చేస్తూ ఉన్న కేంద్ర ప్రభుత్వ వైఖరిపై ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్మిక ఉద్యోగస్తులు చాలీచాలని వేతనాలతో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వారి సమస్యలు పరిష్కారం కోసం ఉద్యమించాల్సిన అవసరం భాతరదేశ కీలకపాత్ర పోష్టిస్తుందని కానీ పాలకవర్గ విధానాల వల్ల శ్రమకు తగ్గ ఫలితం వేకుండా పోతుందని వారన్నారు. కార్మిక వర్గ రక్షణ కోసం దేశవ్యాప్త కార్మిక సంఘాలు ఒక తాటిపై వచ్చి పోరాటానికి సిద్దమవుతున్నామని, దేశ వ్యాప్త సమ్మెలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు బాణాల రాజన్న, బోడపట్ల రాజశేఖర్, కందాల వెంకన్న, మలూరు గోపాల్, నరేష్, రమేష్, మధుసూధన్ తదితరులు పాల్గొన్నారు.

# అధిక ధరలకు విక్రయాలతో జేబులకు చిల్లు

### పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న బెల్టు దుకాణాలు
### పట్టించుకోని ఎక్సైజ్ శాఖ, పోలీసులు



**ప్రజాపక్షం/వర్ధన్నపేట:** మండలంలోని గ్రామాలో మద్యం అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. సంబంధిత పోలీస్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తూ బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తు మామూళ్ల మత్తులో ఉన్నారనే ఆరోపణలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. గ్రామంలో బెల్ట్ షాపులు 24 7గంటలపాటు అమ్మకాలు చేస్తున్నా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారుల పనితీరుపై పలు విమర్శలకు తావిస్తోంది. తనిఖీలు నిర్వహించవల్సిన సంబంధిత పోలీస్, ఎక్సైజ్ శాఖ అధికారులు కొందరు తనిఖీలు మరచిపోయారు. కిరాణం షాపుల్లో కౌంటర్ వద్ద అధిక ధరలకు అమ్మకాలు చేసినా పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. గ్రామాల్లో బెల్ట్ షాపులకు తరలిస్తున్న మద్యంపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉందని వాపోతున్నారు. వైన్ షాపులనుండి తరలించిన మద్యని గ్రామలో కిరాణా షాపులను బెల్టుషాపు గా మార్చేసి దందా కొనసాగిస్తున్నారు. వర్ధన్నపేట మండలంలో గ్రామానికి10నుండి 30షాపులవరకు కొనసాగుతుంటే మండలం మోత్తం దాదాపుగా 1000 బెల్ట్ షాపులు నడిపిస్తున్నారనే వార్తలు వినవస్తున్నాయి. ఐనప్పటికి సంబంధిత పోలీస్ ఎక్సైజ్ అధికారులు పట్టించుకోవడం లేదు. బెల్ట్ షాపుల నుండి అధికారులకు నెల సరి మామూళ్లు అందుతున్నట్టు మండలం లో గుస గుసలు వినిపిస్తున్నాయి. నెలసరి మామూళ్లు తీసుకుంటున్న అధికారులు తనిఖీలు మరిచి గ్రామాల్లో బెల్టు షాపు దందా ప్రోత్సహిస్తున్నారని మద్యం ప్రియులు వాపోతున్నారు. బెల్ట్ షాపుల్లో అధిక ధరలు అమ్మకాలు చేయడంతో మందు బాబుల జేబులకు చిల్లు వేస్తూ బెల్ట్ షాపుల యజమానులు జేబులు నింపిన నెల సరి మా మూళ్లతో అధికారుల జేబులు ఫుల్లుగా నింపుకుంటున్నారని పలువురు విమర్శిస్తున్నారు. మండల పరిధిలోని గ్రామీణ ప్రాంతాలలో వెలువడుతున్న లిక్కర్ దుకాణాలపై సంబంధిత జిల్లా యంత్రాంగం తనిఖీలు చేయాలని కోరుచున్నారు.

# వృద్ధులను చూసి చలించిన కల్నల్



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** మిట్ట మధ్యాహ్నం సమయం సుమారు ఒంటి గంట. భగభగ మండుతున్న సూర్యుడు...అలాంటి వేడిలో వృద్ధ దంపతులు జనగామ ఫ్లై ఓవర్‌పై నడుచుకుంటూ వెళ్తున్నారు. ఇంతలో జనగామకు చెందిన ప్రముఖ కాంట్రాక్టర్ శశి కుమార్ తన కారు ఆపి ఆ వృద్ధులను తన కారులో ఎక్కించుకుందామని ఆలోచన చేస్తుండగా ఒక కారు వెంటనే వచ్చి ఆ వృద్ధుల వద్ద ఆగింది. చక చకా కారు దిగిన కల్నల్ బిక్షపతి ఆ వేడిలో ఫ్లై ఓవర్‌పై వృద్ధుల నడకను చూసి చలించి తన కారులో వృద్ధులను ఎక్కించుకుని వారు ఎటు వెళ్లాలో అని అడుగుతూ బస్టాండ్ వైపు ఆ వృద్ధులను తీసుకెళ్లాడు. దీంతో ఆ వృద్ధుల సంతోషానికి అవధులు లేవు. ఈ దృశ్యాన్ని చూసిన పలువురు కల్నల్ బిక్షపతిని అభినందించారు. అంతేగాక ఆశీర్వదించారు.

# మృతుల కుటుంబాలకు బియ్యం పంపిణీ



**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండలంలోని చిన్న రామన్‌చర్ల గ్రామంలో ఇటీవల మృతిచెందిన మరికుక్కల ఎల్లవ్వ, గంధమల్ల కొర్నేల్ కుటుంబ సభ్యులకు గురువారం తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పిన్నింటి కావ్యశ్రీ బాపురెడ్డి మృతుల కుటుంబ సభ్యులకు 25కేజీల బియ్యం పంపిణి చేశారు. అదేవధంగా అడ్వకేట్ నక్క సిద్దులు యాదవ్ ఇరు కుటుంబ సభ్యులకు రూ.1వేయి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టి అధ్యక్షులు నిమ్మ కరుణాకర్‌రెడ్డి, మండల యువజన కాంగ్రెస్ నాయకులు రమేష్, నాయకులు సిద్దులు, బాపుగౌడ్, నవీన్, కనకయ్య, శ్రీను, ఎల్లయ్య, బ్రహ్మచారి, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా అయ్యాల నిహారికరెడ్డి జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/హసన్‌పర్తి :** హన్మకొండ సుబేదారిలోని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు నివాసక్యాంప్‌కార్యాలయంలోగురువారం 65వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయ్యాల రాంరెడ్డి కుమార్తె అయ్యాల నిహారిక రెడ్డి జన్మదిన వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నోట్ బుక్స్,పెన్స్, ప్యాడ్ లను వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజుకు అందజేసి ఆశీర్వచనం తీసుకున్నారు.అనంతరం ఎమ్మెల్యే నాగరాజు నిహారిక రెడ్డి జన్మదినం సందర్భంగా స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో 65వ డివిజన్ దేవన్నపేట గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తొలి దశ తెలంగాణ ఉద్యమ కారుడి కన్నుమూత

**ప్రజాపక్షం/నెక్కొండ:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన తెలంగాణ తొలి దశ ఉద్యమకారుడు ప్రముఖ వ్యాపారి పుల్లూరి వెంకటయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. వెంకటయ్య పార్థివదేహాన్ని నెక్కొండ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి తన బృందంతో సందర్శించి ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు ఈ కార్యక్రమంలో నెక్కొండ పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, రామలింగేశ్వర ఆలయ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, నెక్కొండ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ దొడ్డ విజయ్, టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ మాజీ సభ్యుడు కొల్లి వెంకటసుబ్బారెడ్డి, మాజీ ఉప సర్పంచి కుసుమ చెన్నకేశవులు,ఈదునూరి సాయి కృష్ణ, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పోలిశెట్టి భాను, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సింగం ప్రశాంత్, సోషల్ మీడియా కన్వీనర్ రావుల తిరుపతిరెడ్డి, మాజీ వార్డు సభ్యులు ఈదునూరి దిలీప్, వనం ఏకాంతం, తాళ్లపల్లి భాస్కర్, తదితరులు వెంకటయ్య తొలి దశ ఉద్యమంలో చేసిన పలు కార్యక్రమాలను గుర్తు చేస్తూ ఆ కుటుంబాన్ని పరామర్శించారు.

# ఉర్సు ఉత్సవాలకు చల్లాకు ఆహ్వానం



**ప్రజాపక్షం/దామెర :** హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గం దామెర మండలం ఒగ్లాపూర్ గ్రామ శివారులోని హజ్రత్ సైలాని బాబా దర్గాలో ఈ నెల 21, 22 తేదీలలో జరిగే ఉర్సు ఉత్సవాలకు హాజరుకావాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని హనుమకొండలోని వారి నివాసంలో నిర్వాహణ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో ఆమీర్ బాబా,అహ్మద్ బాబా,షేక్ మొయిన్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులను ఆశీర్వదించిన కొమ్మలు నాయక్

**ప్రజాపక్షం/గూడూరు:**మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం గ్రామపంచాయితీ కీ చెందిన బత్తిని రమేష్ కుమారులకు దోతి కట్టించుట కార్యక్రమానికీ మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాదర్శి వాంకుడోత్ కోమ్మాలు నాయక్ హాజరై ఆచిన్నారులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఎండి రసూర్ యూత్ కాంగ్రెస్ నాయకలు షాజహాన్ మండల నాయకలు తదితరులు పాల్గోన్నారు.



# ఒకే శిలపై దేవతామూర్తులు!

### నాపాక ఆలయాన్ని సందర్శించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సతీమణి



**ప్రజాపక్షం/చిట్యాల:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని నైన్ పాక గ్రామంలో కాకతీయులనాటి ఏకశిల సర్వతోభద్ర ప్రసిద్ధి గాంచిన పురాతన నాపాక దేవాలయాన్ని గురువారం తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాల,సినిమా ఫోటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సతీమణి రమ్య బంధు మిత్రులతో చిట్యాల మండలంలోని నాపాక దేవాలయాన్ని వారి కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించారు. వారికి ఆలయ ప్రధాన అర్చకుడు పెండ్యాల ప్రభాకర చార్యులు,ఆలయ కమిటీ చైర్మన్ యాదడ్ల రాజయ్య ఆలయ కమిటీ డైరెక్టర్లతో కలిసి పూర్ణ కుంభాభిషేకంతో స్వాగతం పలికారు. పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని ఈ మారముల ప్రాం తంలో ఓకే శిలపై నాలుగు వైపులా నాలుగు ద్వారాలకు నలుగురు దేవత మూ ర్తుల విగ్రహాలతో నిర్మించిన సర్వతోభద్ర ఆలయం ఉండడం ఈ ఆలయం ముఖ్య ప్రత్యేకతతో కలిగి వున్న గొప్ప విశిష్టతని కొనియాడారు. ఇలాంటి ఆల యం దక్షిణ భారత దేశంలో మరెక్కడ చూడలేదని ఇలాంటి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాలని, మంత్రి సహకారంతో సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఆలయకమిటిచైర్మన్ యాదడ్ల రాజయ్య, డైరెక్టర్ చెల్పూరి రాజయ్య, తొట్ల ఎర్రయ్య,ముద్దంగుల ఐలయ్య, కాసిపాక కమల, ఆర్ అండ్ బి డిఈ మమ్మద్ గౌస్, ఏఈ మిన్నాపురం అనూష, కాంగ్రెస్ నాయకులు నక్క భాస్కర్, రాయరకుల మొగిలి, కంకణాల శంకర్, భక్తులు చిన్నల రమేష్,మేర్గు ఐలయ్య, పెండెల రమేష్,దుడ్డెటి శ్రీను, నాపాక దేవాలయ సోషల్ మీడియా ఇంచార్జి కావటి అజయ్, నాపాక దేవాలయ సేవకుడు రాయరాకుల రాజయ్య పాల్గొన్నారు.

# సంస్కృతి పేరిట విదేశీయుల కాళ్లు కడగడం సిగ్గుచేటు

### బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** సంస్కృతి పేరుతో విదేశీ మహిళల కాళ్లు కడిగించడం తెలంగాణ మహిళల ఆత్మ గౌరవానికి జరిగిన ఘోరమైన అవమానం, సిగ్గుచేటు అని బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్ అన్నారు. గురువారం ఆయన వరంగల్ లో మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ మహిళలతో ప్రపంచ అందగత్తెల పోటీదారుల కాళ్ళు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కడిగించడం సరికాదని అన్నారు. కొండా సురేఖ, సీతక్క స్థానిక మంత్రులుగా ఉన్న ఓరుగల్లులో విదేశీ మహిళల కాళ్లు కడిగి తెలంగాణ పరువు తీశారని అన్నారు. రాణి రుద్రమదేవి, సమ్మక్క సారక్కలు, చాకలి ఐలమ్మ లాంటి వీరవనితలు పుట్టిన నెల ఓరుగల్లు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ మహిళతో పాటు, దేశంలోని మహిళా లోకాన్ని ప్రపంచం ముందు అవమానపరిచిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టిందన్నారు. తెలంగాణ ఆడపడుచులతో మిస్ వరల్డ్ పోటీదారుల కాళ్లు కడిగించడం, తువ్వాలతో తుడిపించడం అవమానకరమైన దుర్మార్గమైన అత్యంత హేయమైన చర్య అని, యావత్ తెలంగాణ మహిళా లోకానికి కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే క్షమాపణలు చెప్పాలన్నారు. మహిళలను కోటీశ్వరులను చేస్తామని తమ కాళ్ళ మీద తాము నిలబడేలా మహిళల ఆత్మగౌరవాన్ని పెంచుతామని గొప్పగా చెప్పే ప్రభుత్వం విదేశీయుల కాళ్లు కడిగించడం ద్వారా ఈ సమాజానికి ఏం సంకేతాలు ఇచ్చారని ప్రశ్నించారు.

# బాగిర్తిపేట చర్చిలో బైబిల్ క్విజ్ పోటీలు



**ప్రజాపక్షం/రేగొండ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ లోని బాగిర్తిపేట గ్రామంలో సిఎస్ఐ ఎస్టీ మాథ్యూస్ చర్చ్ జరిగిన మొట్టమొదటి బైబిల్ క్విజ్ యూత్ రిట్రీట్ ప్రోగ్రాంను, పరకాల మిషన్ ఇంచార్జ్, ప్రత్యూష్ బాబు కురియన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రార్థన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. 350మంది కి పైగా పాల్గొన్నారు. ప్రసంగికులు డికె యూజి తేజ్ దీప్ స్నేహ ప్రియ అయ్యగారు యవనస్థులకు రిమైండర్లు, అనే అంశం పై ప్రసంగించారు. యవనస్థులు తమ యవన కాలంలో యేసును రక్షకుడిగా అంగీకరించి యేసు మార్గంలో నడవాలని యువకులు చెడు వ్యసనాలకు అలవాటు పడి మానసిక ఒత్తిడికి లోనయి ఆత్మ అత్యలకు పాల్పడి తమ నిండు జీవితాన్ని నాశనం చేసుకొని తల్లి దండ్రులకు శోకాన్ని నింపు తున్నారు,, అలా చేయ కుండా యేసు చూపిన మార్గంలో నడచి జీవించాలని సూచించారు తరువాత జరిపిన క్విజ్ పోటీ లో పది గ్రూపులు పాల్గొనగా సిఎస్ఐ దామరంచపల్లి చర్చ్ వారు మొదటి బహుమతి గా రూ.5000 సిఎస్ఐ గుడెప్పాడు చర్చ్ వారు రెండవ బహుమతి గా రూ. 3000 సిఎస్ఐ మల్లక్కపేట చర్చ్ వారు మూడవ బహుమతి గా రూ. 2000 గెలుపొందారు. ఉపొందిన వారికి రేవ, పెండెల బాబురావు గారు రేవ, చిలువేరు సామ్యూల్, స్థానిక పాస్టర్ బి.రాజు కుమార్ శోభా రాణి గారూ బహుమతులు అందించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సంఘ సభ్యులు పెండెల సంజీవ మాటాడుతూ, సిఎస్ఐ ఎస్టి మాథ్యూస్ చర్చ్ భాగిర్తిపేటలో మొట్టమొదటి బైబిల్ క్విజ్, యూత్ రిట్రీట్ ప్రో గ్రాంలో పాల్గొనడానికి వచ్చిన 17 సంఘాల పాస్టర్లకు యవనస్థులకు మరియు క్విజ్ నిర్వహించిన క్విజ్ మాస్టర్ అశోక్ సార్ అండ్ టీంకి కోయర్ టీంకి స్థానిక సంఘ సభ్యులకు సండే స్కూల్ పిల్లలకి యూత్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. పరకాల మిషన్ ఇంచార్జ్ రేవ ప్రత్యూష్ బాబు కురియన్ గారు రేవ, పెండెల బాబురావు, సిస్టర్ అన్నా జాన్, యూత్ సభ్యులు పెండెల రమ, రత్నాకర్ ప్రశాంత్, సందీప్, టోనీ సిజ్జ్, సనిత్ వర్మ,డాన్ విరాట్ కావ్య, సంఘ సభ్యులు పెండెల శంకర్, ఉపేందర్, మంద జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## యువతను క్రీడల్లో ప్రోత్సహించేందుకు కబడ్డీ పోటీలు

**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** ఈనెల 23 24 25 తేదీలలో భీమదేవరపల్లి మండలం గాంధీనగర్ గ్రామంలో అంబేద్కర్ పాదువు సంఘం ఆధ్వర్యంలో కబడ్డీ క్రీడోత్సవాలు నిర్వహించనున్నట్లు సంఘం బాధ్యులు తెలిపారు. గురువారం గాంధీ నగర్‌లో క్రీడోత్సవాల పోస్టర్ ఆవిష్కరించారు. ఉమ్మడి కరీంనగర్, వరంగల్ జిల్లా స్థాయి పోటీలలో యువత పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. నేటి యువత మద్యం, ఆన్‌లైన్ గేమ్ వంటి వ్యసనాలకు బానిసై బంగారు భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని అన్నారు. వారిని క్రీడలవైపు మళ్లించి వారిలో నూతన ఉత్తేజాన్ని నింపాలనే ఉద్దేశంతో కబడ్డీ క్రీడోత్సవాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ క్రీడలలో గెలుపొందిన జట్లకు మొదటి బహుమతి రూ.20,000, రెండవ బహుమతి రూ.15,000, మూడు రూ. 10,000 నాలుగు రూ.5,000 నగదు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. క్రీడకారులు పెద్ద సంఖ్యలో పోటీలలో పాల్గొనాలని కోరారు. కరపత్రం ఆవిష్కరణలో తాళ్లపెల్లి రాజయ్య, తాళ్లపెల్లి కుమాస్వామి, ప్రసాద్, అశోక్, ప్రభాకర్, సిగ చిరంజీవి, మంద మహేందర్, ప్రభుదాస్, గద్దం కనకధారి, గద్దం శివ, కొక్కుల ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పోచమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట



**ప్రజాపక్షం/టేకుమట్ల:** టేకుమట్ల మండలం లోని వెంకట్రావు పల్లి గ్రామంలో మధునపోచమ్మ దేవత గుడి నిర్మాణ, విగ్రహా దాత అయిన అంకల్ల వనిత స్వామి దంపతులను తెలంగాణ తొలి స్పీకర్, ఎమ్మెల్సీ, శాసన మండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి అభినందించి శాలువాతో సన్మానించారు. గ్రామంలో జరిగిన పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యి ప్రత్యేక పూజలు చేశారు. పోచమ్మ తల్లి దీవెనలతో గ్రామస్తులు సుభిక్షంగా ఉండాలని ఆయురారోగ్యాలతో పాడిపంటలతో సుఖ సంతోషాలతో జీవించాలని కోరారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మధుసూదనాచారిని సన్మానించారు. ఈ సందర్భంగా గుడి నిర్మాణం విగ్రహాలు బాగున్నాయని మధుసూదనచారి ప్రశంసించగా, గుడి నిర్మాణ , విగ్రహ దాత ఒక్కరే అని గ్రామస్తులు తెలపడంతో ఆయన సంతోషం వ్యక్తం చేస్తూ, గ్రామంలో పోచమ్మ తల్లి గుడి ఉండాలనే సంకల్పంతో తన సొంత ఖర్చులతో గుడి నిర్మించడమే కాకుండా విగ్రహ దాత అయిన అంకల్ల వనిత స్వామి దంపతులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. వారిద్దరి దంపతులకు శాలువాతో సన్మానం చేసి మీ జన్మ చాలా ధన్యమని మీ దంపతులను గ్రామంలో అందరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. వారి వెంట కార్మిక శాఖ మండల అధ్యక్షుడు నేరెళ్ల రామకృష్ణ గౌడ్, ముజరాజ్ సంఘం జిల్లా నాయకులు అన్నవేని రమేష్, నేరెళ్ల శ్రీనివాస్, యువజన నాయకులు జక్కుల కిరణ్, సాగర్, చింతల రమేష్, రాజిరెడ్డి, భిక్షపతి, ప్రభాకర్ రావు , శంకర్, ముందయ్య, చరణ్, సునీల్, రాజయ్య, పున్నం కుమారు, రాజేందర్, రమేష్, తిరుపతి, ప్రభాకర్, సాదా మహేందర్ తదితరులు పాల్గొన్నారు..

## మృతుని కుటుంబానికి పరామర్శ



**ప్రజాపక్షం/వర్ధన్నపేట:** వర్ధన్నపేట మండలం దివిటిపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కార్యకర్త కూనూర్ రాజు అనారోగ్యంతో మృతి చెందగా గురువారం వర్ధన్నపేట బిఆర్ఎస్ నాయకులు మృతుని కుటుంబాని పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు భౌతిక దేహన్ని సందర్శించి పూలమాలు వేసి నివాళులు అర్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తుళ్ల కుమార స్వామి, మాజీ ఎంపీపీ అన్నం నేను అప్పారావు,మాజీ జెడ్పిటిసి మార్గం భిక్షపతి, గ్రామ సర్పంచ్ బుంగ ప్రవీణ్ లత, గ్రామ ఇంచార్జ్ సిల్వర్ కుమార స్వామి, గ్రామ ప్రధాన కార్యదర్శి కందిక సారయ్య, సీనియర్ నాయకులు పిట్టల రాజు, కూనూర్ జగన్, రాజ గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

## కాజీపేట ఎసిపిని కలిసిన సత్యనారాయణరావు

**ప్రజాపక్షం/ కమలాపూర్:** హన్మకొండ జిల్లా కాజీపేట ఏసిపి పింగిలి ప్రశాంత్ రెడ్డిని కమలాపూర్ మండలానికి చెందిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తక్కలపల్లి సత్యనారాయణ రావు తో పాటు పార్టీ సీనియర్ నాయకులు కట్కూరి చంద్రారెడ్డి, మత్స్యపారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు మురళి కృష్ణతో పాటు పలువురు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ప్రజా సమస్యలపై స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని సత్యనారాయణ రావు కోరినట్లు తెలిపారు.

## సిఎంను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే, ఇన్‌చార్జి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** నియోజకవర్గ అభివృద్ధి పనుల కోసం సీఎం రేవంత్‌రెడ్డిని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సిరాజేందర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి రూ.50 కోట్ల నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ నియోజకవర్గ అభివృద్ధిపై నిధుల జారీపై సానుకూల నిర్ణయం తీసుకుంటానని హామీ ఇచ్చారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.ప్రజల అవసరాలను ప్రభుత్వానికి చేరవేసి పాలకుర్తికి మెరుగైన మౌలిక సదుపాయాలు తీసుకురావడంతో వారి కృషి అభినందనీయమని సీఎం వారిని అభినందించారు.

## ముగిసిన వేసవి శిక్షణ కార్యక్రమం

**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల కోసం నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరాలు గురువారం ఘనంగా ముగిసాయి. కార్యక్రమానికి సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులకు ఎంఇఒ సునీతారాణి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ ఇంటర్నేషనల్ ఓమోయా యునైటెడ్ యంగ్ స్టార్స్ అసోసియేషన్ స్వచ్ఛంద సంస్థ అధ్వర్యంలో నిర్వహించిన వ్యక్తిత్వ వికాస శిక్షణ కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సంస్థ వ్యవస్థాపకులు ఎస్‌పి మాస్టో మార్గదర్శకత్వంలో విద్యార్థులకు ఉచితంగా ధ్రువపత్రాలు అందజేసారు

## యువ నాయకత్వానికి అవకాశం కల్పించాలి



**ప్రజాపక్షం/వర్ధన్నపేట:** కాంగ్రెస్ పార్టీ పదవుల్లో యువనాయకత్వానికి అవకాశం కల్పించాలని వర్ధన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి నామినేషన్ చేసిన జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్ అన్నారు. గురువారం వర్ధన్నపేట మండల కేంద్రంలోని స్థానిక ఎబిఎస్ ఫంక్షన్ హాల్ లో వర్ధన్నపేట పర్వతగిరి మండలాల కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశాన్ని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు వారి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశాని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ పరిశీలకులు ఎమ్మెల్సీ అమర్ అలీ ఖాన్, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ , నియోజకవర్గం పరిశీలకులు మేడి రవి చంద్ర హాజరయ్యారు. ఈ సందర్భంగా జాతీయ యువజన అవార్డు గ్రహీత వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు జక్కి శ్రీకాంత్ వర్ధన్నపేట మండల అధ్యక్ష పదవికి నామినేషన్ వేయడం జరిగింది. ఈ సందర్భంగా జక్కి శ్రీకాంత్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో సామాజిక న్యాయం పాటిస్తూ యువతకు అధిక ప్రాధాన్యతమిస్తూ సమర్థవంతమైన నైపుణ్యం గల విద్యావంతులకు పార్టీ పదవులు ఇవ్వడం ద్వారా పార్టీకి ఎంతో బలంగా తయారవుతుందని భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ నాయకత్వంలో యువనాయకత్వాన్ని పెంపొందించడం ద్వారా కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో రానున్న పది సంవత్సరాలు అధికారంలో ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా ప్రతిపక్షంలో కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా పార్టీ కార్యక్రమాలు, వ్యక్తిగత సమాచారాన్ని టిపిసిసి పరిశీలకులు ఎమ్మెల్సీ అమర్ అలీ ఖాన్ కి వర్ధన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి దరఖాస్తు ఫారం ను అందించారు.

## బాల్య వివాహాలపై అవగాహన



ప్రజాపక్షం/శివ్వంపేట : మండలంలోని దొంతి గ్రామంల గల శ్రీవేణుగోపాలస్వామి జాతర వద్ద ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సీడీపీఓ హేమభార్గవి బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్యవివాహాలపై, గుడ్‌టచ్, బ్యాడ్ టచ్, పిల్లలపై లైంగికదాడి, బాలికల విద్యపై అవగాహన వంటి విషయాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు వసుమతి, బాలల పరిరక్షణ కమిటి కోఆర్డినేటర్లు శంకర్, సరిత, అంగన్‌వాడీ టీచర్లు జ్యోతి, హేమలత, ఫహీముస్సీసా తదితరులు ఉన్నారు.

## రసమయి జన్మదిన వేడుకలు..

ప్రజాపక్షం/బెజ్జంకి:మానకొండూర్ నియోజకవర్గ మాజీ ఎంఎల్ఏ రసమయి బాలకిషన్ జన్మదిన వేడుకలను గురువారం మండల పరిధిలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద బీఆర్‌ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు పాకాల మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేసినిర్వహించారు. బిఆర్ఎస్‌నాయకులుతదితరులుపాల్గొన్నారు.

## వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు



ప్రజాపక్షం/శివ్వంపేట : మండల పరిధిలోని దొంతి గ్రామంలో శ్రీవేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు కన్నులపండువగా జరిగాయి. గురువారం రథోత్సవాన్ని ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి ప్రారంభించారు. గ్రామ ప్రధాన పురవీధుల గుండా తిరుగుతూ భక్తులకు ధర్శనం దర్శనమిచ్చాడు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ చంద్రాగౌడ్, మాజీ ఎంపిపి కల్లూరి హరికృష్ణ, మాజీ జెడ్‌పిటిసిపబ్బమహేశ్‌గుప్తా, జడ్పీ కోఆప్షన్ మాజీ సభ్యులు మన్సూర్, బిఆర్ఎస్ మండలాధ్యక్షులు రమణాగౌడ్, సీనియర్‌నాయకులు,టిపిసిసికార్యదర్శి,బిజెపి జిల్లాఅధ్యక్షులురమేశ్‌గౌడ్,తదితరులు ఉన్నారు.

## ఇసుక కుప్పలు సీజ్

ప్రజాపక్షం/పాపన్నపేట:అనుమతులు లేకుండా మంజీరా నుండి అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పాపన్నపేట తహసీల్దార్ సతీష్ కుమార్ తెలిపారు.గురువారం మండల పరిధిలోని ఆరేపల్లి గ్రామ శివారులో అక్రమంగా నిలువలు ఉంచిన 12 కుప్పాలను సుమారు 20 ట్రాక్టర్ ట్రిప్పులు గల ఇసుకను సీజ్ చేసినట్లు వారు తెలిపారు. సీజు చేసిన నివేదికను పై అధికారులకు పంపిస్తామన్నారు. వారు ఇచ్చిన ఆర్డర్ ప్రకారంగా తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు.

# డ్రగ్స్ నిర్మూలన పోరు యాత్ర

ప్రజాపక్షం/కొహెద: డ్రగ్స్ నిర్మూలన పోరు యాత్రను విజయవంతం చేద్దామని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బోయిని నిర్మల అన్నారు.కొహెద మండల కేంద్రంలోని రైతు వేదికలో డ్రగ్స్ నిర్మూలన పోరుయాత్ర గోడ పత్రిక ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ బోయిని నిర్మల జయరాజ్ మాట్లాడుతూ డ్రగ్స్ నిర్మూలన పోరుయాత్ర హుస్నాబాద్ నియోజకవర్గంలోని గత కొన్ని రోజులుగా చిగురు మామిడి, భీమదేవరపల్లి, సైదాపూర్ మండలాలలో డ్రగ్స్ నిర్మూలన పోరు యాత్రను విజయవంతం చేసుకొని కొహెద మండలంలోని అన్ని గ్రామాలకు డ్రగ్స్ పై అవగాహన కల్పించడం కోసం ఒక మహోత్తరమైన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న టువంటి హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసి నాయకులకు అభినందనలు తెలిపారు.డ్రగ్స్ తీసుకోవడం వల్ల విద్యార్థులు యువతి, యువకులు శారీరకంగా, మానసికంగా, సామాజికంగా నష్టపోతు తల్లిదండ్రుల కష్టాలను గుర్తించకుండా చిన్నతనంలోనే ప్రాణాలను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.డ్రగ్స్‌తో పాటు ఆన్లైన్ బెట్టింగ్స్, లోన్ యాప్స్ తదితర అంశాలను వివరించుటకు గ్రామంలోకి వస్తున్నటువంటి జేఏసి నాయకులు, మహిళా సంఘాలతో పాల్గొని కొహెద మండలాన్ని డ్రగ్స్ నిర్మూలన మండలంగా చేయాలని తెలంగాణ రాష్ట్రములోనే ఆదర్శ మండలంగా మారాలని కోరారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గం జేఏసి చైర్మన్ కవ్వ లక్ష్మారెడ్డి, హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసి కోఆర్డినేటర్ మేకల వీరన్న యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మంద ధర్మయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భీమ్‌రెడ్డి తిరుపతిరెడ్డి, డిప్యూటీ ఎమ్మార్వో దేవేంద్ర ఎప్పి అభిలాష్, జగదీష్ చారి, కోదూరి శ్రీదేవి, వేముల జగదీష్, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు శారద, కార్యదర్శి పద్మ, రవీందర్, ఖాతా శ్రీకాంత్, మాజీ సర్పంచ్ దోమ్మాట జగన్‌రెడ్డి, బాలకిషన్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.



## హుస్నాబాద్ నుండి యాదాద్రికి ఎక్స్‌ప్రెస్ బస్సు ప్రారంభం



ప్రజాపక్షం/ హుస్నాబాద్: హుస్నాబాద్ డిపో నుండి నూతనంగా యాదాద్రి (యాదగిరి గుట్టకు ) ఎక్స్‌ప్రెస్‌బస్సును తెలంగాణ బిసి మరియు రవాణశాఖ మంత్రి పొన్నం ప్రభకర్‌గౌడ ఆదేశాల మేరకు గురువారం జిల్లా గ్రంథాలయ చైర్మెన్ కేడం లింగమూర్తి అధ్వర్యంలో సింగిల్ విండో చైర్మెన్ బొల్లి శెట్టి శివయ్య , మార్కెట్ కమిటీ చైర్మెన్ తిరుపతిరెడ్డి తో కలిసి జెండ ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కేడం లింగమూర్తి మాట్లాడుతూ హుస్నాబాద్ డిపో గత పాలనలో నష్టల్లో నడుస్తుండగా నేడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అన్ని సౌకర్యాలతో పూర్తి స్థాయిలో మళ్లీ నడుస్తుందని అన్నారు. ఇప్పటికే ఈ డిపో నుండి బాసర, గోదావరి ఖని, జనగాం, హన్మాకొండ, సిద్దిపేటకు , హైద్రాబాదకు సూపర్‌డిలక్స్ బస్సులు నడిపిస్తున్నట్లు అయన తెలిపారు ముందు,ముందు హుస్నాబాద్ నుండి ముంబాయి,నడపనున్నట్లు అయన తెలిపారు. ఈ లాంటి సౌకర్యంను ప్రజలు అందరు వినియోగించుకోవాలని అయన తెలిపారు. డి ఎం మాట్లాడుతూ ఈ బస్సు ఉదయం 6.30 గంటలకు మరియు సాయంకాలం 4.25 నిముషలకు బయలు దేరుతుందని డి ఎం వెంకన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో మెకనికల్ సూపరెండెంట్ శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులుచిత్తారి పద్మ, రజిత, సరోజన, హసన్, బిక్యనాయక్, తదితరులు పాల్గోన్నారు.

## అనారోగ్యంతో బిఆర్ఎస్ నాయకుడు మృతి

### అంత్యక్రియల్లో పాడె మోసిన వంటేరు ప్రతాపరెడ్డి



ప్రజాపక్షం/మనోహరాబాద్:మనోహరాబాద్ మండలంలోని పాలాట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నీలం సత్యనారాయణ గౌడ్ గత కొంతకాలంగా అనారోగ్య సమస్యతో బాధపడుతూ బుధవారం సాయంత్రం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి మాజీ ఎంపిపి పురం నవనీత రవి ముదిరాజ్ తో కలిసి గురువారం ఉదయం పాలాట గ్రామానికి చేరుకొని నీలం సత్యనారాయణ గౌడ్ భౌతిక గాయానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. తక్షణ ఆర్థిక సహాయంగా 50వేల రూపాయలు కుటుంబ సభ్యులకు ప్రతాపరెడ్డి అందజేశారు. అనంతరం సత్యనారాయణ గౌడ్ అంత్యక్రియల్లో పాల్గొని పాడెను మోశారు. ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ సత్యనారాయణ గౌడ్ మృతి పార్టీకి తీరని లోటు అని అన్నారు. ఒక మంచి కార్యకర్తను,మంచి నాయకున్ని బిఆర్ఎస్ పార్టీ కోల్పోయిందని పేర్కొన్నారు. సత్యనారాయణ గౌడ్ లాంటి అనుచరున్ని కోల్పోవడం చాలా బాధగా ఉందని వంటేరు ప్రతాపరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. భగవంతుడు సత్యనారాయణ గౌడ్ ఆత్మకు శాంతి చేకూర్చాలని మనస్పూర్తిగా కోరుకున్నారు. వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ప్రతాప్ రెడ్డి వెంట మాజీ ఎంపిపి పురం నవనీత రవి ముదిరాజ్,మాజీ సర్పంచులు పూల అర్జున్, పంజా బీక్షపతి ముదిరాజ్, మాధవరెడ్డి, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్, నాయకులు పొట్టల వెంకట గౌడ్, గౌరారం జగన్ గౌడ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ ఆలయం వద్ద మందుబాబుల వికృతి చేష్టలు

ప్రజాపక్షం/హత్నూర:పలుగు పోచమ్మ తల్లి ఆలయం వద్ద మందు బాబుల వికృతి చేష్టలు చేయడం వలన భక్తులు విసగి పోతున్నారు.ఎక్సైజ్ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. భక్తులతో కిటకిటలాడే పలుగు పోచమ్మ ఆలయం వద్ద విచ్చలవిడిగా ఏర్పాటు చేసిన కల్లు దుకాణాలతో భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డుకు ఇరువైపుల భారీ షెడ్లు వేసి కల్లుతో పాటు మద్యం అమ్మడం రోడ్డుకు ఇరువైపుల వాహనాల పార్కింగ్‌తో వచ్చిపోయే భక్తులకు వాహనదారులకు ప్రాణ సంకటంగా మారింది. మామూళ్ల మత్తులో ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టించుకోకపోవడంతో మందు బాబుల వికృత చేష్టలకు భక్తులు పడుతున్న ఇబ్బందులు అన్ని ఇన్నీ కావు. సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని శేర్‌ఖాన్ పల్లి గ్రామ శివారులో వెలసిన శ్రీ శ్రీ పలుగు పోచమ్మ, ఆలయం వద్ద రోడ్డుకు ఇరువైపులా వేసిన భారీ షెడ్లలో మద్యం కల్లు అమ్మకాలతో భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు వివరించారు. ఇలాంటి సంఘటనల వల్ల ఆర్టీసీ బస్సులు అటువైపు నుంచి నడపడం బంద్ చేశారని స్థానికులు పేర్కొంటున్నారు. ఆబీసర్లు, ఆలయ నిర్వాహకులు కల్పించుకొని ఆలయం వద్ద ఎదురుగా ఉన్న దుకాణాలను తొలగించాలని స్థానికులు ,భక్తులు కోరుతున్నారు. ఎక్సైజ్ ఆబీసర్లు తక్షణమే స్పందించి కల్లు దుకాణాలను తొలగించాలని ఆలయ ప్రతిష్టను దెబ్బతీయకుండా చూడాలని భక్తులు, స్థానికులు కోరుతున్నారు.

# ప్రతి ఒక్కరిని అక్షరాస్యులుగా తయారు చేయాలి: ఎంఇఓ సత్తయ్య

ప్రజాపక్షం/కొండపాక:ప్రతి ఒక్కరిని అక్షరాస్యులుగా తయారు చేయడమే లక్ష్యంగా పని చేయాలని కుకునూరుపల్లి మండల ఎంఇఓ బచ్చలి సత్తయ్య అన్నారు.కుకునూరుపల్లి ఉన్నత పాఠశాలలో ఉల్లాస్ కార్యక్రమం పై గురువారం అవగాహన కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఎంఇఓ మాట్లాడుతూ సమాజంలోని అందరికి చదవడం రాయడంలో అక్షరాసులుగా తీర్చిదిద్దడం కోసం ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని దీనిలో మనమంతా కలిసి అన్ని వయసుల వారిని అక్షరాసులుగా తీర్చిదిద్దాలన్నారు.సమాజంలో అభివృద్ధికి పునాది అయిన అక్షరాస్యత సంఖ్యా శాస్త్రంపై దృష్టి సాధించాలన్నారు.ఉల్లాస్ అనేది అందరికి జీవితకాల అభ్యాసమని పేర్కొన్నారు.ఆర్థిక ఇబ్బందులతో పదో తరగతి వరకే చదివి నిలిపివేసిన వారు ఆపై చదువులు సైతం నిలిపివేసిన వారు ఓపెన్ స్టడీ సిస్టంలో పూర్తి చేయవచ్చని ఇలాంటి అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సహకారం అందించాలని సూచించారు.ఈ నెల 25 వరకు గ్రామాల్లో సర్వే చేసి జాబితా సిద్ధంగా ఉంచాలని అనంతరం కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు.అలాగే ప్రభుత్వ పాఠశాలలో నమోదు సంఖ్యను పెంచడానికి కృషి చేయాలన్నారు.గ్రామాల్లో ప్రైవేటుకు వెళ్తున్న వారికి నచ్చజెప్పి ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా చూడాలన్నారు.ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో నడుస్తున్నాయని వాటిలో చేర్పించడానికి అందరూ సహకరించాలన్నారు.ఏపీఎం ముగ్దుమ్ అలీ మాట్లాడుతూ ఉల్లాస కార్యక్రమాన్ని పట్టుదలతో అంకితభావంతో పనిచేసే కుకునూరుపల్లి మండలాన్ని ఆదర్శంగా నిలవాలని సూచించారు.అనంతరం ఉల్లాస్ యాప్‌ను మహిళ సంఘాల మహిళలకు డౌన్లోడ్ చేపించి, సర్వే ఫామ్‌లను అందజేశారు.పలు ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయ లు ఎపిఒ, మహిళ స్వ యం సహాయక స ంఘ సభ్యులు, సిసిలు, విఒఎలు, విఒ లు ,ఎ ఎపిసి చైర్మన్లు, సిఆర్‌పి సంతోష్, తదితరులు పాల్గొన్నా రు.



## రెండు బైకులు ఢీ ఒకరికి తీవ్ర గాయాలు

**ప్రజాపక్షం/శివ్వంపేట:** ఎదురెదురుగా వస్తున్న రెండు బైకులు ఢీ కొన్న ఘటన శివ్వంపేట మండలం లింగోజిగూడ గ్రామ సమీపంలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం పిల్లుట్ల గ్రామానికి చెందిన గాండ్ల కుమార్ నర్సాపూర్ వైపు వెళ్తుండగా ఎదురుగా వస్తున్న పెద్దపులి నర్సింలు ఇద్దరు ఎదురెదురుగా ఢీ కొన్నారు. దీంతో గాండ్ల కుమార్‌కు తీవ్రంగా యాలు కావడంతో సంగారెడ్డి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.


## రేగోడు లో పాముల సయ్యాటలు



**ప్రజాపక్షం/రేగోడు:**రేగోడు మండలంలోని పాములు సయ్యాటలాడుతూ తరచుగా కనడుతుంటాయి రేగోడు గ్రామ శివారులోని బల్కం పేట ఎల్లమ్మ వెళ్లే దారిలో గురువారం పాములు సయ్యాటలాడుతూ పలువురిని ఆశ్చర్యం కలిగిఒచాయి వెళ్తున్న దారిలో పాములు సయ్యాటను ఆసక్తిగా పిల్లలు పెద్దలు తిలకి ంచారు.

## వృద్ధురాలు మిస్సింగ్ కేసు నమోదు

**ప్రజాపక్షం/నర్సాపూర్:**వృద్ధురాలు మిస్సింగ్ కేసు నమోదు అయినట్లు ఎస్ఐ లింగం గురు వారం ఓ ప్రకటనలో తెలిపారు ఈ సంద ర్భంగా ఆయన మాట్లా డుతూ నర్సాపూర్ మండ ల పరి ధిలోని తుజాల్పూ



ర్ గ్రామానికి చెందిన వృద్ధు రాలు మల్లమ్మ ఈనెల 13వ తేదీన మధ్యాహ్నం రేషన్ బియ్యం తీసుకువస్తానని ఇంట్లో నుంచి వె ళ్లిందన్నారు. అప్పటినుంచి ఇప్పటివరకు తిరిగి ఇంటికి రాలేదని తెలిపారు. వారి కుటుంబీకులు చుట్టుపక్కల బంధువుల వద్ద వెతికిన ఎలాంటి ఆచూకీ లభించలేదన్నారు కొడుకు గాలి శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆచూకీ తెలిస్తే నర్సాపూర్ పోలీసులకు సమాచారం ఇవ్వాలనిఎస్ఐ లింగం తె లిపారు.

# శిక్షణలు ఉపాధ్యాయుల సామర్థ్యాన్ని పెంచుతాయి

అధునాతన బోధన ఉపాధ్యాయుల లక్షణంగా ఉండాలి

ఉపాధ్యాయుల శిక్షణలను సందర్శించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**ప్రజాపక్షం/హనుమకొండ ప్రతినిధి :** శిక్షణలు ఉపాధ్యాయుల సామర్థ్యాన్ని పెంచుతాయని, అధునాతన బోధన ఉపాధ్యాయుల లక్షణంగా ఉండాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సూచించారు. హనుమకొండ జిల్లాలో జరుగుతున్నటువంటి ఉపాధ్యాయుల శిక్షణలను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య గురువారం సందర్శించి ఉపాధ్యాయులతో మమేకమయ్యారు. శిక్షణలు ఏ విధంగా జరుగుతున్నాయో జిల్లా విద్యాశాఖ అధికారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం శిక్షణ పొందుతున్న వివిధ సబ్జెక్టులలో శిక్షణ పొందుతున్నటువంటి ఉపాధ్యాయుల సమావేశపు హాలులోకి ప్రవేశించి ఉపాధ్యాయులతో ముచ్చటించారు. శిక్షణలు ఎలా ఉన్నాయి? ఇంకా ఏమైనా నూతన పద్ధతులు , నూతన విషయాల పట్ల శిక్షణ అవసరము ఉందా అని తెలుసుకున్నారు. ఉపాధ్యాయులందరూ అధునాతన బోధన పద్ధతులతో పాటు, 21వ శతాబ్దపు బోధన మెలకువలను కలిగి ఉండాలని, దానికోసం శిక్షణలు అవసరమని ఆమె తెలిపారు. ప్రభుత్వం బైలింగ్వల్ ద్విభాష పాఠ్యపుస్తకాలను అందిస్తుందని, వాటి అవసరం ఎలా ఉందని, వాటి ఉపయోగం ఎలా ఉందని ,ఆమె ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులలో ఆంగ్లం నైపుణ్యాలు పెంచాలని, తరగతి గదిని డిజిటలైజ్ చేయడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని, విద్యార్థుల ప్రవర్తనలను గమనించి, వారికి నైతిక విలువల పెంపు పట్ల అవగాహన కల్పించాలని, మార్గదర్శనం చేయాలని ఆమె తెలిపారు. ప్రతి ఉపాధ్యాయుడు కూడా ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్ ను ఉపయోగించి బోధన చేయాలని, ఉపాధ్యాయులు బోధనోపకరణాలను వాడటం ద్వారా విద్యార్థుల యొక్క అభ్యసనం సులువు అవుతుందని ఆమె తెలిపారు. గత మూడు రోజులుగా స్కిల్ స్టార్ కు ఇంటర్నేషనల్ పాఠశాలలో జరుగుతున్నటువంటి శిక్షణలలో సుమారు 470 మంది ఉపాధ్యాయులు గణితం, ఆంగ్లం ,సాంఘిక శాస్త్రము, ఉర్దూ ఉపాధ్యాయులు, ప్రత్యేక ఉపాధ్యాయులు, మండల స్థాయి రిసోర్స్ పర్సన్ లకు శిక్షణ కొనసాగుతోంది. ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి. వాసంతి, గుణాత్మక విద్య సమన్వయకులు ఏ. శ్రీనివాస్, సమ్మిళిత విద్య కోఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి, సెంటర్ ఇన్చార్జిల, రిసోర్స్ పర్సన్ లు పాల్గొన్నారు.

## ప్రజల రుణం కార్యకర్తల కష్టాన్ని ఎన్నటికీ మర్చిపోను

వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు



**ప్రజాపక్షం/వర్ధన్నపేట:**కష్టపడ్డ ప్రతి కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు అన్నారు.గురువారం వర్ధన్నపేట టౌన్ లోని ఎబిఎస్ గార్డెన్స్ నందు వర్ధన్నపేట టౌన్, వర్ధన్నపేట, పర్వతగిరి మండలాల 3, 14, 43, డివిజన్ల నాయకులతో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశం వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ అబ్జర్వర్ అమర్ అలీ ఖాన్, మేడి రవిచంద్ర, టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ పాల్గొని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు వారు మాట్లాడుతూ, ప్రజల రుణం కార్యకర్తల కష్టాన్ని మర్చిపోను అని,కష్టపడ్డ ప్రతి కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు. నియోజకవర్గంలో రాబోయే కాంగ్రెస్ పార్టీ కమిటీ కమిట్మెంట్ తో పనిచేసే నాయకత్వాన్ని ప్రోత్సహించండి అని,కాంగ్రెస్ పార్టీయే నా గ్రూపు అని తెలిపారు. సమర్థ నాయకత్వం ద్వారానే పార్టీ బలోపేతం అవుతుందని, ప్రజలకు కార్యకర్తలకు సేవ చేసే నాయకత్వాన్ని ఎంపిక చేయండి అని అన్నారు.కాంగ్రెస్ పార్టీలో పదవైన, ప్రజా ప్రతినిధి పదవి అయినా పార్టీకి ప్రజలకు సేవ చేయాలని, బాధ్యత గా నిర్వహించే నాయకత్వాన్ని ప్రోత్సహించాలన్నారు. గ్రూపులు పెట్టవద్దు అని, కష్టపడ్డ కార్యకర్తకు పార్టీ గుర్తింపు లభిస్తుందని అన్నారు. 2017కు ముందు నుండి పార్టీ మారకుండా కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ వారికి బ్లాక్ అధ్యక్షులు, మండల, వార్డు,గ్రామ అధ్యక్షులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు.కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు జిల్లా, బ్లాక్, మండల, డివిజన్ వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన రైస్ మిల్ ప్రారంభం

మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు



**ప్రజాపక్షం/నిజాంపేట:**నిజాంపేట మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ లక్ష్మీనరసింహా స్వామి రైస్ మిల్ ను గురువారం ఎమ్మెల్యే రోహిత్ రావు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లక్ష్మీ నరసింహ స్వామి రైస్ మిల్ ను ప్రారంభించుకోవడం శుభసూచకం అన్నారు. ఇలాంటి రైస్ మిల్ లను ఏర్పాటు చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. రైతుల సంక్షేమ కోసం పాటుపడే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు.అనంతరం రైస్ మిల్ నిర్వాహకులు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, మాజీ సర్పంచ్ అమరసేనారెడ్డి,కొమ్మట సత్యనారాయణ,శివ ప్రసాద్,దేమే యాదగిరి,జిట్టి మారుతి, యూత్ అధ్యక్షులు రామచందర్ నాయక్, శ్రీనివాస్ నాయక్,సామల మహేష్,అల్లాడి వెంకటేష్,సూరా రాములు,గుమ్మలఅజయ్,నాగరాజు,లక్ష్మణ్ గౌడ్, వెంకట్, శ్రీశైలం, రైస్ మిల్ నిర్వాహకులు, గణేష్, యువరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## టెక్నికల్ సిబ్బందికి వర్టికల్ విభాగాలపై ఒక్క రోజు శిక్షణ తరగతులు

ట్రైనింగ్ సద్వినియోగం చేసుకోవాలి .. మంచి ఫలితాలు రాబట్టాలి

జిల్లా ఎస్పి పరితోష్ పంకజ్

**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి:** జిల్లా పోలీసు కార్యాలయంలో వివిధ పోలీసు స్టేషన్స్ ,సర్కిల్ ,డిఎస్పి కార్యాలయాలలో విధులు నిర్వహిస్తున్న టెక్నికల్ సిబ్బందికి ఒక్క రోజు శిక్షణ తరగతులను నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పి పరితోష్ పంకజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ మారుతున్న సమాజానికి అనుగుణంగా కంప్యూటర్ పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని వివిధ వర్టికల్ విభాగాలలో మంచి ప్రతిభ కనబరచాలని ఎఫ్ ఐఆర్ మొదలుకొని డాటా ఎంట్రీ , ఈ పెట్టి కేసులు ,ఈ చల్లాన్ నమోదు, వరకు ఎలాంటి సందేహాలున్న ఈ శిక్షణ ద్వారా నివృత్తి చేసుకోవాలని శిక్షణ అనంతరం కూడ జిల్లా ఐటి సెల్ సేవలను వినియోగించుకొని వర్టికల్ విభాగాలలో



సంగారెడ్డి జిల్లాను ముందు వరుసలో నిలపడానికి కృషి చేయాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మెరుగైన సేవలను ,నాణ్యమైన ఇన్వెస్టిగేషన్ చేసేందుకు అనుకూలంగా తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ వివిధ రకాల ఆధునిక యాప్‌లను అందుబాటులోకి తీసుకరావడం జరిగిందని వివరించారు ఈ ఆధునిక యాప్‌లను సక్రమంగా వినియోగిస్తూ పనిని సులభతరం చేసుకొవచ్చన్నారు. ఈ శిక్షణ ద్వారా మీ యొక్క నైపుణ్యత పెరుగడంతో పాటు వివిధ స్టేషన్లలో అన్ని రకాల సేవలను చేసేందుకు పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉంటారన్నారు. ఈ శిక్షణను సద్వినియోగం చేసుకొని జిల్లాకు మరిన్ని మెరుగైన సేవలను అందించాలని ఎస్పి సూచించారు. ఈ ఒక్క రోజు శిక్షణ కార్యక్రమానికి ఫంక్షనల్ మానిటరింగ్ అధికారి, డిఎస్పి జహీరాబాద్ రామ్ మోహన్ రెడ్డి, వర్టికల్ కో ఆర్డినేటర్, ఇన్స్పెక్టర్ డిసిఆర్‌బి రమేష్, ఐటి సెల్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్, ఐటిసెల్ సిబ్బంది సజీవ్, చంద్రశేఖర్, ,రవి, శ్రీకాంత్, వివిధ స్టేషన్ లకు చెందిన టెక్నికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/నిజాంపేట:**నిజాంపేటకు చెందిన కొమ్మాట శ్రీను నర్సవ్వ చిన్న కుమారుడు కొమ్మాట రఘు ఇటీవల హైదరాబాద్ లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. బాధిత కుటుంబ సభ్యుల ను ప్రముఖ సంఘ సేవకుడు చలిమెటి నరేందర్ భాగ్యలక్ష్మి గురువారం రోజున కుటుంబాన్నిపరామర్శించి తక్షణ సహాయంగా రూ.5000 వేలను రూపాయలను బాధిత కుటుంబ సభ్యు లైన తల్లిదండ్రులకి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సిద్దిరాం రెడ్డి, జాలపోచయ్య, గరుగుల సుధాకర్, కొమ్మాట అమర్, కొమ్మాట నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



## ముత్యం రమేష్ సేవలు మరువలేనివి



ప్రజాపక్షం/సుల్తానాబాద్ : స్వర్గీయ ముత్యం రమేష్ గౌడ్ సేవలు మరువలేనివి అని పలువురు గౌడ సంఘం నాయకులు అన్నారు. ముఖ్యం రమేష్ జయంతి వేడుకలను గురువారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ముందు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ముత్యం రమేష్ తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుని పలువురు కన్నీటి పర్యంతమయ్యారు.ఈ కార్యక్రమం లో మంద శ్రీనివాస్ గౌడ్, వేగోళం అబ్బ య్య గౌడ్, పులి రమేష్ గౌడ్, పొన్నం తిరుపతి గౌడ్, కొయ్యడ శ్రీనివాస్ గౌడ్,పోడేటి వెంకటేష్ గౌడ్, కొయ్యడ వెంకటేష్ గౌడ్, కేక్కర్ల శ్రీనివాస్ గౌడ్, మంద అంజయ్య గౌడ్, కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, వేముల కిరణ్ గౌడ్, అంతటి రమేష్ గౌడ్, గుర్రం సాయి వంశీ గౌడ్ తో పాటు గౌడ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉన్నత సౌకర్యాలు కల్పించడమే లక్ష్యం

### ఎమ్మెల్యే సూచనలకు స్పందించిన జిల్లా కలెక్టర్

ప్రజాపక్షం/సుల్తానాబాద్ : ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులకు ఉన్నత సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. విద్యార్థిని విద్యార్థుల సౌకర్యార్థమై సుల్తా నాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో,ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అదనపు తరగతి గదుల ఏర్పాటు కై పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు దృష్టికి రాగా ఎమ్మెల్యే సత్వరమే స్పందించి విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు జిల్లా కలెక్టర్ కు సూచనలు చేసి నిధులు మంజూరు చేయమని కోరగా జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి రూ. 1.40 కోట్ల నిధులు మంజూరు చేశారు.విదార్థులకు విద్యాభ్యాసం లో ఎలాంటి ఇబ్బందులు ఉండకూడదనే నేపథ్యంతో వారికి ఉన్నత సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా అదనపు తరగతి గదులు నిర్మించడం కోసం వెంటనే పనులు ప్రారంభించడం జరుగుతుందని ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు. విద్యార్థిని విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అదనపు తరగతి గదులు నిర్మాణానికి పూనుకున్న ఎమ్మెల్యే విజయ రమణారావు కు స్థానికులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## జనగణనలో మున్నూరు కాపుల లెక్క పక్కా తేల్చాలి




ప్రజాపక్షం/పెద్దపల్లిటౌన్ : కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా జనగణనతో పాటు చేపట్టబోయే కులగణనలో రాష్ట్రంలో మున్నూరు కాపుల లెక్క పక్కా తేల్చాలని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర తాజా మాజీ అధ్యక్షు లు కొండ దేవయ్య అన్నారు. పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో గురువారం మీడియాతో మాట్లాడుతూ తెలంగాణలో దాదాపు 40లక్షల వరకు ఉన్న మున్నూరు కాపు జనాభా ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేసిన కులగననలో తగ్గిందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర చేపట్టే కులగణనలో మున్నూరు కాపులు సర్వే సందర్భంగా వారి పేర్ల చివరన పటేల్ అని తప్పకుండా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఇప్పటి వరకు మన సం ఘంలో కొందరు మున్నూరు కాపులు కానీ వారు కూడా పదవుల్లో ఉండి పెత్తనం చెలాయిస్తున్నారని, ఇక అలా జరగకుండా కేవలం మున్నూరు కాపుల బలాన్ని చాటాలని అన్నారు. ఏపార్టీలు అధికారంలో ఉన్నా మున్నూరు కాపులకు న్యాయమే జరుగుతోందని అసంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఏర్పాటు చేసిన మున్నూరు కాపు కార్పోరేషన్‌కు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశా . ప్రతి జిల్లా కేంద్రంలో మున్నూ రు కాపు సంఘం భవనాల నిర్మాణానికి నిధులు ఇస్తూ 2 ఎకరాల చొప్పున స్థలం కేటాయించాలని కోరారు. మున్నూరు కాపుల రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలంటే మన బలం, సత్తా చాటాలని అవసర ముంద న్నారు.మన వాటాను దక్కించుకోవడానికి గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు అవగాహణ సమావే శాలు నిర్వహిస్తామని తెలిపారు. ఇందులో భాగంగా గ్రామ స్థాయిలో సంఘం అధ్యక్ష, కార్య దర్శులకు ఓటు హక్కు కల్పించి రాష్ట్ర స్థాయిలో ప్రజాస్వామ్య బద్ధంగా ఓట్ల ద్వారా రాష్ట్ర కమిటీ నియామ కానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పెంట రాజేష్, నాయకులు తూముల శ్రీనివాస్, కొప్పుల మహేష్, కందుకూరి అంజయ్య, దండె వెంకటేశ్వర్లు, దొడ్ల మహేందర్, సాయి, బైరెడ్డి సాగర్, ఆకుల సాంబ, జొన్నల రవి, ఆకుల రాజిరెడ్డి, ఆడప లక్ష్మ న్ పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సమ్మె విజయవంతం చేయాలి

### హమాలీ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎరవెల్లి ముత్యంరావు



ప్రజాపక్షం/ముత్తారం : దేశవ్యాప్త సమ్మెలో హమాలీ కా ర్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎరవెల్లి ముత్యం రావు అన్నారు. గురువారం పెద్దపల్లి జిల్లాముత్తారం మండలంలోని మచ్చుపేట,మైదంబండ, హరిపురం,కేషనపల్లి, కాసర్ల గడ్డ, ము త్తారం తదితర గ్రామాల్లో హమాలీ కార్మికులకు కరపత్రాలు పంచు తూ, గ్రూపు సమావేశాలు చేస్తూ, ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం దేశవ్యాప్త సమ్మె కరపత్రాన్ని ఆవిష్కరి ంచారు.ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా హమాలీ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా అధ్యక్షులు ఎరవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ.. హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, అమాలి కార్మికులందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని,విధి నిర్వహణలో గాయపడిన, చనిపోయిన కార్మికులకు నష్టపరిహారం ఇచ్చే విధంగా ఇన్సూరెన్స్ చేయించాలన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక లకు ఉన్న హక్కుల్ని ఊడగొట్టి, పెట్టుబడిదారులకు యజ మానులకు లాభం చేకూర్చే విధానాలను అనుసరి స్తుందని, అందులో భాగంగానే నాలుగు లేబర్ కోడ్స్ తెచ్చిందని, ఈ లేబర్ కోడ్లు రద్దు కోసం జరిగే సమ్మెలో కార్మికులు అందరూ పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు బూడిద గణేష్, సిఐటియు మండల కన్వీనర్ వెంకటేష్, వివిధ గ్రామాల అమాలి కార్మిక యూనియన్ల నాయకులు రాజమల్లు, ప్రసాద్, సమ్మయ్య, నరసయ్య, శంకర్, తిరుపతి, రాజయ్య,, మల్లయ్య, పురుషోత్తం తో పాటు పాల్గొన్నారు.

## మలేషియా అంతర్జాతీయ కరాటే పోటీల్లో మండల విద్యార్థికి పతకాలు




ప్రజాపక్షం/ముత్తారం : మలేషియాలో ఈనెల 9వ తేదీ నుండి 12వ తేదీ వరకు హైపోసిటీ స్పోర్ట్స్ లో జరిగిన అంతర్జాతీయ కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లో తెలంగాణ రాష్ట్రం పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని దర్యాపూర్ ఆదర్శ పాఠశాల,కళాశాలలో ఇంటర్మీడియట్ 2025 బ్యాచ్ కి చెందిన విద్యార్థిని హాసిని రెండు మెడల్స్ సాధించి కళాశాలకు, ఈ ప్రాంతానికి గొప్ప పేరు తీసుకురావడాన్ని హర్షిస్తూ కళాశాల ప్రిన్సిపల్ కేసరి సంతోష్ కుమార్ విద్యార్థిని అభినందిస్తూ ఇదే స్ఫూర్తితో మరింత ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు. సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూహాసిని ఈ టోర్నమెంట్ లో బాలికల సీనియర్ కేటగిరి కటా విభాగంలో స్వర్ణ పథకం, కుమిటి (61 కేజీ)లవిభాగంలో రజిత పథకం గెలుచుకోవడం జరిగిందన్నారు. ఆశ్రయం విజయంలో అత్యంత కీలకపాత్ర పోషించిన విద్యార్థి తల్లి ఎం దేవి. హాసినికి కరెంటు మీద ఉన్న మక్కువతో కరాటే మాస్టర్ కావటి సమ్మయ్య వద్ద హాసిని ప్రారంభ దశ నుంచే కఠినమైన శిక్షణ, ప్రేరణ,ఈ మార్గదర్శకత్వం అందించి ఆమె ఈ స్థాయికి తీసుకువచ్చారని, అలాగే తల్లి కష్టం, షిహన్,ఈ. శ్రీనివాస్ ప్రోత్సాహం వల్ల ఈ పథకాలు సాధించడం జరిగిందన్నారు. సీఎస్ కే ఐ ఇండియా చీప్ షిహాన్, శ్రీనివాస్, భారత బృందాన్ని సమర్థవంతంగా నేతృత్వం వహించారు. ఈ విజయం సందర్భంగా ఆదర్శ పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ సంతోష్ హర్షం వ్యక్తం చేస్తూ హాసినికి విద్యార్థి మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.

## విక్రమ్‌రావు హతాన్మరణం తీరని లోటు




ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ : ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐ ఎఫ్ డబ్ల్యూ జె) జాతీయ అధ్యక్షుడు కోటంరాజు విక్రమ్ రావు హతాన్మరణం విషాదకర సంఘటనతో జర్నలిస్టు సమాజానికి తీరని లోటని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ పెద్ద పల్లి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పోగుల విజయ్ కుమార్ సుంక మహేష్ లు అన్నారు. గురువారం పెద్దపల్లి బస్టాండ్ వద్ద గల అమరవీరుల స్థూపం వద్ద విక్రమ్ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా టిడబ్ల్యూజేఎఫ్ పెద్దపల్లి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పోగుల విజయ్ కుమార్, సుంక మహేష్ లు మాట్లాడుతూ తెలుగు వారైన విక్రమ్ రావు జర్నలిజం రంగంలో దేశవ్యాప్తంగా గొప్ప గుర్తింపు పొందారని,ఢిల్లీ, లక్నో వంటి నగరాల్లో పలు ప్రఖ్యాత పత్రికల్లో జర్నలిస్టుగా, ఎడిటర్‌గా సేవలందించారని అన్నారు. సుదీర్ఘకాలంగా లక్నోలో నివసిస్తూ జర్నలిస్టుల హక్కుల కోసం నాలుగు దశాబ్దాలకు పైగా పోరాడారని గుర్తు చేశారు. 1984 నుండి ఐఎఫ్‌డబ్ల్యూజేకు ఆరు సార్లు అధ్యక్షుడిగా ఎన్నికై, వృత్తి ధర్మం కోసం ఎంతో కృషి చేశారని, ఆయన దా దాపు 200కు పైగా పుస్తకాలు రచించారని అన్నారు. దేశంలో జర్నలిస్టుల సమస్యలపై పోరాటాలకు మార్గదర్శకుడిగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఫణి సుదర్శన్, సభ్యులు సబ్బు సతీష్, శ్రీనివాస్, షాబీర్ పాషా, కాల్వల భాస్కర్ ఇరుగురాల ప్రశాంత్, మేడి దేవేందర్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తు పరిష్కారానికి కృషి

### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ : పైలెట్ ప్రాజెక్టులో భాగంగా ఎలిగేడు మండలంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పై వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం ఎలిగేడు తహసిల్దార్ కార్యాలయం సందర్శించి సదస్సుల నిర్వహణ పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను త్వరగా ఫీల్డ్ విచారణ పూర్తి చేసే పరిష్కరించాలని అన్నారు. మనకు వచ్చిన దరఖాస్తులలో విచారణ పూర్తయిన వాటిని వెంటనే ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు.రెవెన్యూ సదస్సులలో వచ్చిన ప్రతి దరఖాస్తుకు సంబంధిత నోటిసులు జారీ చేయాలని అన్నారు. భూ భారతి చట్ట ప్రకారం వాటి పరిష్కారానికి పకడ్బందీ చర్యలు చేపట్టాలని అన్నారు.ఈ సమావేశంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి. గంగయ్య, తాహసిల్దార్ యాకన్న, డిప్యూటీ తాసిల్దార్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## యూనియన్ నాయకుడికి ఘననివాళులు



ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి : రామగుండం మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సీనియర్ నాయకులు మంథని లింగయ్య అకాల మరణం విషయం తెలిసి, ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు కందుకూరి రాజారత్నం, ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం ఎ గౌస్, ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ లు గురువారం అతని ఇంటికి వెళ్ళి పార్థీవ దేహం పై అరుణ పతాకాన్ని కప్పి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. లింగయ్య చనిపోవడం కార్మిక వర్గానికి తీరని లోటని వారు పేర్కొన్నారు. ఏఐటియుసి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ తరపున లింగయ్య మృతి పట్ల జోహార్లు అర్పిస్తూ, వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి,సంతాపం వ్యక్తం చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు రొడ్డ శంకర్, ఆర్.రాజేందర్, స్వరూప, సదయ్య, ప్రకాష్, గణేష్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## బాల్య మిత్రుడికి బాసటగా నిలిచిన మిత్ర బృందం

ప్రజాపక్షం /సుల్తానాబాద్ : బాల్య మిత్రుడు నిట్టూరి నిఖిల్ కు బాసటగా నిలిచి 21 వేలు రూపాయలు ఆర్థిక చేయూత అందించి 2014–15 మిత్ర బృందం బాసటగా నిలిచారు. గురువారం సుల్తానాబాద్ మండల కేంద్రంలో ఇటీవల నిట్టూరి నిఖిల్ తండ్రి నిట్టూరి ఆనంద్ అనారోగ్యంతో పరమపదించి నారు.ఈ విషయం తెలిసిన నిఖిల్ ఎస్ ఎస్ సి 2014–15 బాల్యమిత్రులు చేయి చేయి కలిపి తమ వంతు సహాయం గా 21 వేలు రూపాయల ఆర్థి క చేయూతను అందించి బా సటగా నిలిచారు. ఈకార్య క్రమంలో బాల్య మిత్రులు మంద శివ కుమార్ గౌడ్, ముత్యాల సాయికుమార్, మీర్జా అక్రమ్, పెంట వేణు, కూకట్ల శ్రీకాంత్, కేక్కర్ల రాకేష్, గౌస్, సల్మాన్, మిట్టపల్లి శ్రవణ్, తోట మధు, పూదరి సాయికుమార్, అమ్ముల ప్రవీణ్, పోచంపల్లి మధు, ధర్మపురి నవీన్, పొన్న గోపి, నల్లవెల్లి శ్రీకాంత్ తో పాటు తోటి స్నేహితురాళ్ళు పాల్గొన్నారు.

# విద్యాలయ నిర్మాణం కోసం స్థలం, తాత్కాలిక భవన పరిశీలన



**ప్రజాపక్షం/బైంసా:** బాసర సరస్వతి అమ్మవారి సన్నిధిలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ఆ దశగా ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. అందులో భాగంగానే గురువారం కేంద్రీయ విశ్వవిద్యాలయాల డిప్యూటీ కమిషనర్ డాక్టర్ మంజునాథ్ భవన నిర్మాణం కోసం స్థలం, ప్రస్తుతం విద్యాలయం ప్రారంభం కోసం తాత్కాలిక భవనాన్ని పరిశీలించారు. ఉదయం నుండి రెండు మూడు గంటల పాటు డిప్యూటీ కమిషనర్, ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ లు బాసరలో ఇదే పనుల్లో నిమగ్నమయ్యారు. త్రిబుల్ ఐటీ సమీపంలో తాత్కాలిక భవనంతో పాటు, అదేవిధంగా బాసర గోదావరి నదికి వెళ్లే దారిలో మరో భవనాన్ని పరిశీలించారు. స్థలాన్ని పరిశీలించి అధికారులు పలు సూచనలు ఇచ్చారు. విద్యార్థులకు సౌకర్యంగా ఉండే తాత్కాలిక భవనం, అనువైన స్థలం కావాలని డిప్యూటీ కమిషనర్ తెలిపారు. ఈ విషయంలో ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. అనంతరం అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. అందరి సహకారంతో త్వరలో కేంద్రీయ విద్యాలయం ప్రారంభమవుతుందని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు. డిప్యూటీ కమిషనర్ తో పాటు, అసిస్టెంట్ కమిషనర్ అనురాధ,నిర్మల్ ఆర్, డి.వో రత్నమాల, జిల్లా విద్యాశాఖ అధికారి రామరావ్ బాసర తహసిల్దార్ పవన్ చంద్ర, మాజీ జెడ్పిటిసిలు వసంతరమేష్, మాజీ ఎంపీపీ విశ్వనాథ పటేల్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, సతీశ్వర్‌రావ్, మండల అధ్యక్షుడు సాయినాథ్ పటేల్, నాయకులు ప్రతాప్‌రావ్, శివాజీ, ముధోల్ మండల నాయకులు ఉన్నారు.

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం..



**ప్రజాపక్షం/తానూర్:** మండలంలోని దాహగం గ్రామంలో గురువారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంను రైతులతో కలిసి శాస్త్రవేత్తలు నిర్వహించారు. శాస్త్రవేత్తలు నరసయ్య, కార్తీక్, విజయ్ కుమార్, మాట్లాడుతూ .. పంట మార్పిడి వలన కలిగే లాభాలు, తక్కువ యూరియా వాడడం వల్ల రైతు పంటల ద్వారా ఆదాయాన్ని ఎలా పొందాలో తెలియజేశారు. సాగునీటిని ఆదా చేయడం వలన భూమిలో నీటి లోటును రాబోయే రోజుల్లో రాకుండా చూసుకోవచ్చని రైతులకు వివరించారు. చెట్లను పెంచడం ద్వారా పర్యావరణం ద్వారా కలిగే మేలును వివరించారు. రైతులు తమ కొనుగోలు చేసిన రసాయనాలు విత్తనాలు, రసీదులను భద్రపరుచుకోవాలని, ఏవో మనీషా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సిరాజ్, మాజీ సర్పంచ్ నాగోరావ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని ఆత్మహత్య..

**ప్రజాపక్షం/తానూర్:** మండలంలోని మాహలింగి గ్రామానికి చెందిన జాదవ్ మాయావతి(35) అనే వివాహిత గురువారం ఉదయం ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది.ట్రైయినీ ఎస్సై నవనీత్ రెడ్డి,తెలిపిన వివరాల ప్రకారం బుధవారం రాత్రి భర్త గౌతమ్ వంట వండలని అనగా భార్య వండలేదు.దీంతో భర్త గౌతం అన్నం తినక ఇంటి బయట పడుకున్నాడు.ఉదయం లేచి పాలేరు పనికి వెళ్లగా భార్య మాయావతి క్షీణిక ఆవేశంలో ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది.భర్త గౌతమ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ట్రైయినీ ఎస్సై నవనీత్ రెడ్డి తెలిపారు.మృతురాలికి ఒక కూతురు.కుమారుడు ఉన్నారు.

## ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణ



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:** 2024–25 విద్యా సంవత్సరం ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బంధీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్ అధికారులకు ఆదేశించారు. గురువారం తన ఛాంబర్‌లో సంబంధిత వివిధ శాఖల అధికారులతో ఆయన సమన్వయ సమావేశం నిర్వహించారు. ఇంటర్ పరీక్షల నిర్వహణ ఏర్పాట్లను ఇంటర్ విద్యాధికారి రవికుమార్‌తో అదనపు కలెక్టర్ సమీక్షించి అడిషనల్ కలెక్టర్ మాట్లాడారు. మే 22 నుండి 27 వరకు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండవ సంవత్సరం పరీక్షలు మధ్యాహ్నం రెండున్నర గంటల నుండి సాయంత్రం ఐదున్నర గంటల వరకు జరుగుతాయని తెలిపారు. ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలకు మొత్తం 18837 మంది విద్యార్థులు హాజరు కానుండగా 36 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. పరీక్షలను సాఫీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు పరీక్షల సమయాలకనుగుణంగా ఆర్టీసీ బస్సు రవాణా సదుపాయం కల్పించాలని ఆర్టీసీ అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు. పరీక్షలు జరిగే సమయంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగకుండా చూడాలని ట్రాన్స్‌కో అధికారికి సూచించారు. నిర్ణీత సమయానికి సకాలంలో ప్రశ్నపత్రాలు పరీక్ష కేంద్రాలకు చేరేలా పోలీసుబందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసుశాఖకు సూచించారు. పరీక్షలు ప్రారంభమయ్యే సమయానికి ముందే విద్యార్థులు తమకు కేటాయించిన పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్ తెలిపారు. పరీక్షలు పూర్తయిన తర్వాత జవాబుపత్రాల బండల్లను పోస్టల్ శాఖ వారు తమ ఆధీనంలోకి తీసుకుని ఎలాంటి లోటుపాట్లను తావు లేకుండా నిర్ణీత ప్రాంతాలకు జాగ్రత్తగా చేర్చాలని పోస్టల్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఇంటర్ విద్యాధికారి రవికుమార్ మాట్లాడుతూ కాపీయింగ్‌కు ఆస్కారం లేకుండా ఆరుగురు సిట్టింగ్ స్క్వాడ్, రెండు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను నియమిస్తున్నామన్నారు. 36 పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాల పర్యవేక్షణ ఉంటుందన్నారు. సమీక్షా సమావేశంలో జిల్లా విద్యాధికారి, ట్రాన్స్‌కో పోస్టల్ రెవెన్యూ వివిధ శాఖల అధికారులు, అడిషనల్ పోలీసు కమీసనర్ బస్వారెడ్డి, ఇంటర్ పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు చిన్నయ్య, కనకమహాలక్ష్మీ పాల్గొన్నారు.

## బొరేగాం గ్రామ ఘటన హేయమైన చర్య




**ప్రజాపక్షం/ముధోల్:** బోరేగాం గ్రామ ఘటన ఒక హేయమైన చర్య అని దళిత సంఘాల నాయకులు ఖండించారు. ఈ దుర్ఘటనకు పాల్పడిన వ్యక్తులను వెంటనే అరెస్టు చేసి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బుద్ధుని విగ్రహాన్ని తీసివేయడం సరైన చర్య కాదన్నారు. బుద్ధుని విగ్రహం ఎక్కడ ప్రతిష్టించబడ్డతో అక్కడే తిరిగి మరల ప్రతిష్టించబడ్డతో అక్కడే తిరిగి మరల ప్రతిష్టించాలని విన్నవించారు. అదేవిధంగా బుద్ధపూర్ణిమ నాడు మహిళలపై దాడి చేసిన వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేసి చట్టపరంగా శిక్షించాలని కోరారు.ఎలాంటి దుశ్చర్యలకు పాల్పడని అరెస్టు చేసిన దళితులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల నియోజకవర్గ వ్యాప్తంగా తమ నిరసన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షుడు నారాయణ వాగ్మారే, దళిత సంఘాల నాయకులు జొండ్లె విశ్వంభర్, హాసేకర్ ప్రకాష్, శ్రావణ్, గంగాధర్, శంకర్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నారాయణ పాఠశాలలో జరుగుతున్న ఉపాధ్యాయుల శిక్షణా తరగతులను గౌరవ అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు)ఫైజాన్ అహ్మద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిక్షణా తరగతులు ఉపాధ్యాయుల నైపుణ్యాలను మెరుగుపరుస్తాయని, కావున అందరూ హాజరు అయి శిక్షణను సద్వినియోగం చేసుకోవాలన్నారు. శిక్షణలో ఇప్పటివరకు ఏమేమి నేర్చుకున్నారు. అని ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అలాగే డిఆర్‌పిలు చెప్పిన భోధనా మెళకువలు, డిజిటల్ భోధనా పద్ధతులు, నఅభ్యసన ఫతితాల సాధన, జీవన నైపుణ్యాల పెంపు,కృత్యాధార బోధన మొదలగు అంశాలు ఇవ్వబడిన షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని, వాటినిద ఉపాధ్యాయులు అవగాహన చేసుకోవాలని ఆయన తెలిపారు.ఉపాధ్యాయులకు పలుల సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్.ఏ.ఓ రమణారెడ్డి, ఏఎంఓ నర్సయ్య,కోర్స్ ఇంచార్జీలు, డిఆర్‌పిలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు నిత్య విద్యార్థి కావాలి..



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్:** నిర్మల్ పట్టణం లోని చాణక్య పాఠశాలలో జరుగుతున్న ఉపాధ్యాయ శిక్షణా తరగతులలో భాగంగా,సాంఘిక శాస్త్ర నిపుణులు,అసిస్టెంట్ ప్రొఫెసర్ కట్కం మురళి హాజరు అయి ఉపాధ్యాయులు నిత్య విద్యార్థిలా ఉండాలని,ఎప్పటికప్పుడు నూతన అంశాలు నేర్చుకుంటూ ఉండాలని సూచించారు.ఈ సందర్భంగా సాంఘిక శాస్త్ర విషయాలు ఏ విధంగా భోధించాలో వారికి అవగాహన కల్పించారు.చాలా విషయాలు పటాలు వేసి,ఫ్లో చార్ట్‌లు గీసి,ఒక క్రమానుసరం అన్నీ గుర్తుండేలా విద్యార్థులకు నేర్పించాలన్నారు.భౌగోళిక,చారిత్రక అంశాలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో సి.ఎం.ఓ.యన్ ప్రవీణ్ కుమార్,కోర్స్ బాధ్యులు యన్.విద్యాసాగర్,డి.ఆర్.పి లు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు పోక్సోచట్టం గురించి తెలుసుకోవాలి..

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:** నిర్మల్ జిల్లా న్యాయ సేవ సంస్థ కార్యదర్శి,సీనియర్ జడ్జి రాధిక గురువారం రోజు చాణక్య పాఠశాలలో జరుగుతున్న ఉపాధ్యాయ శిక్షణ తరగతులను పరిశీలించి,ఉపాధ్యాయులకు పోక్సోచట్టం గురించి మార్గదర్శనం చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,ఉపాధ్యాయులు సమాజ శ్రేయస్సు కోసం,విద్యార్థినుల భవిష్యత్తు కోసం పోక్సోచట్టం గురించి తెలుసుకోవాలని,ఉపాధ్యాయులకు పోక్సోచట్టం గురించి,చట్టం లోని పలు సెక్షన్స్ గురించి,శిక్షల గురించి వివరించారు.విద్యార్థులకు ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న సంఘటనల గురించి వివరిస్తూ,విద్యార్థినులను అప్రమత్తం చేయాలని,వాటి బారి నుండి ఎలా తప్పించుకోవాలో ఆంమె వివరించారు.ముఖ్యంగా మహిళా ఉపాధ్యాయినిలు గుడ్‌టచ్,బ్యాడ్‌టచ్ వంటి అన్ని విషయాలు వివరించి,విద్యార్థినులను చైతన్యవంతులను చేయాలని,సూచించారు.ఈ కార్యక్రమంలో సిఎం ఓ యన్ ప్రవీణ్ కుమార్,కోర్స్ ఇంచార్జి యన్ విద్యాసాగర్,డి.ఆర్.పి.లు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కలెక్టర్ చేతుల మీదుగా మాస్కాపూర్ ఉన్నత పాఠశాల కరపత్రాలు విడుదల..

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్:** ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ ఉన్నత పాఠశాల యాజమాన్యం రూపొందించిన కరపత్రాలను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్,జిల్లా విద్యాధికారి పి.రామారావు లు గురువారం రోజు విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు కరపత్రాల్లో పొందుపరిన విషయాలను ఆసక్తి గా చదివి మెచ్చుకున్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బోనగిరి నరేందర్ రావు,కుర్ర శేఖర్,వెన్నం అంజయ్య,షేక్ ఇమ్రాన్,కిషన్ ప్రసాద్,రవి లు పాల్గొన్నారు.